తిప్పర్తిలో సన్న బియ్యం పంపిణీపై ఆరోపణలు

- లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందని రేషన్ బియ్యం.. పక్కదారి పడుతున్నాయా
- 75 శాతం కోటా తీసుకున్నా.. మిగతా బియ్యం అడిగితే అయిపోయిందంటున్న డీలర్లు

నల్గొండ జిల్లా నవంబర్ 22 వుదయం ప్రతినిధి

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీపై అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేదలకు పూర్తి స్థాయిలో బియ్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యం క్షేత్ర స్థాయిలో నీరుగారుతోందని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల తమకు కేటాయించిన రేషన్ బియ్యాన్ని పూర్తి స్థాయిలో పంపిణీ చేయకుండానే కోటా ముగిసిందంటూ డీలర్లు చెబుతున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. తమకు రావాల్సిన కోటాలో 75 శాతం బియ్యం తీసుకున్న తర్వాత మిగిలిన బియ్యం కోసం రేషన్ షాపులకు వెళ్తే నిల్వలు అయిపోయాయని సమాధానం ఇస్తున్నారని వాపోతున్నారు. పూర్తి కోటా అందకుండానే బియ్యం అయిపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అందాల్సిన సన్న బియ్యం ఎక్కడికి వెళ్తున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అధికారుల పర్యవేక్షణ ఏదీ?

ప్రభుత్వ పథకం అమలులో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్న ప్పటికీ సంబంధిత అధికారులు సరైన పర్యవేక్షణ చేపట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. రేషన్ డీలర్ల పనితీరుపై తనిఖీలు నిర్వహించి, పంపిణీలో పారదర్శకత ఉండేలా చూడాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ తీరుపైనా లబ్ధిదారులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ రావాల్సి ఉంది.

ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తిప్పర్తి మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. లబ్ధిదారుల రేషన్ కార్డుల ఆధారంగా ఈ-పాస్ పంపిణీ వివరాలు, డీలర్ల వద్ద ఉన్న బియ్యం నిల్వలు, గోదాముల నుంచి సరఫరా అయిన బియ్యం లెక్కలను క్షుణ్ణంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంపిణీలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత డీలర్లతో పాటు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పేదలకు హక్కుగా అందాల్సిన సన్న బియ్యం పంపిణీలో పారదర్శకత తీసుకురావాలని, ప్రతి లబ్ధిదారుడికి పూర్తి కోటా అందేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రజక అభివృద్ధి సంస్థ కమిటీలు రద్దు..

- నల్లగొండ జిల్లా, పట్టణాలకు నూతన అడాక్ కమిటీలు
- జిల్లా కన్వీనర్‌గా చిలకరాజు సతీష్ కుమార్.. పట్టణ కన్వీనర్‌గా దామనూరి శ్రీనివాస్
- రజకుల హక్కులు, రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్తాం రాష్ట్ర కన్వీనర్ మావురపు నరసింహా



నల్లగొండ, జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 22:

నల్గొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థలో గతంలో ఏర్పాటు చేసిన నగర, జిల్లా, మండల, గ్రామ కమిటీల మూడేళ్ల పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో వాటన్నింటినీ రద్దు చేస్తూ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నల్లగొండ జిల్లా, పట్టణాలకు నూతన అడాక్ కమిటీలను నియమించింది. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవనంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ మావురపు నరసింహా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు పొన్నాడ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి కమ్మన్న ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కమిటీల రద్దుపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రజకుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

నూతన కమిటీల నియామకం

నల్లగొండ జిల్లా అడాక్ కమిటీ కన్వీనర్‌గా చిలకరాజు సతీష్ కుమార్‌ను, కో-కన్వీనర్లుగా చర్లపల్లి మల్లేశం, జంజిరాల శేఖర్, పగిడిమర్రి శ్రీనివాస్, ఖమ్మంపాటి యాదయ్య, పగిళ్ల ఎంకన్న, ఎల్లుట్ల సైదులును నియమించారు. జిల్లా స్థాయి బాధ్యతల్లో భాగంగా పెళ్లి నరసింహను కూడా నియమించినట్లు సమావేశంలో ప్రకటించారు. నల్లగొండ పట్టణ కన్వీనర్‌గా దామనూరి శ్రీనివాస్‌ను, కో-కన్వీనర్లుగా భీమనపల్లి శంకరయ్య, యాలిజాల అంజయ్య, గడ్డం మారయ్య, ఎల్లుట్ల రవిలను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ చిలకరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. రజకుల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అభ్యున్నతే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రజకులపై దాడులు, దౌర్జన్యాలు జరగకుండా అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నల్లగొండ జిల్లాలోని 33 మండలాల్లో మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని చెప్పారు. రజకులకు రావాల్సిన రిజర్వేషన్లు, హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామని, త్వరలో నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో-కన్వీనర్లు మందలపు గాంధీ, జూపల్లి రాజశేఖర్, చంద్రమోహన్, చుక్క అన్న, రాజు, శ్రీధర్, చిలకరాజు చెన్నయ్యతో పాటు సట్టు బుచ్చిరాములు, పగిళ్ల రాములు, పగిళ్ల కాశయ్య పాల్గొన్నారు.

పద్మశాలీల ఐక్యతే సమాజ ప్రగతికి పునాది!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

పద్మశాలి కుల బాంధవులంతా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, పారిశ్రామిక, రాజకీయ రంగాల్లో తమదైన ప్రతిభను చాటుకోవడంతోపాటు సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వ్యక్తిగత ఎదుగుదలతోపాటు సామూహిక ప్రగతికి ప్రాధాన్యమివ్వాలని, పరస్పర సహకారం, ఐక్యత, సేవాభావంతో సమాజాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. లక్ష్మీదేవిపల్లిలోని మామిడి తోటలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకలకు పద్మశాలి కుటుంబీకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నిత్యజీవితంలోని పనుల నుంచి కొంత సమయం కేటాయించి కుల బాంధవులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆత్మీయ పలకరింపులు, యోగక్షేమాల విచారణతో కుటుంబాల మధ్య అనుబంధాలు మరింత బలపడ్డాయి.

ఐక్యతతోనే అభ్యున్నతి

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పద్మశాలి సమాజంలో అపారమైన ప్రతిభ, కష్టపడే తత్వం, వృత్తి నైపుణ్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలతోపాటు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో స్థిరపడేలా సంఘం పెద్దలు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

కులవృత్తికి పూర్వవైభవం

తరతరాలుగా కొనసాగుతున్న పద్మశాలీల కులవృత్తి చేనేతకు పూర్వవైభవం తీసుకురావడంతోపాటు ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. చేనేత రంగంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సంఘటితంగా కృషి చేయాలని, వృత్తిదారులకు అండగా నిలవాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి చేయూతనివ్వడంతోపాటు ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, మహిళలకు సముచిత గుర్తింపు కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఆటపాటలతో చిన్నారుల సందడి

వన సమారాధనలో చిన్నారులు ఆటపాటలతో సందడి చేస్తూ అందరినీ అలరించారు. వివిధ వినోద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

నిర్వాహకులకు అభినందనలు

కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంఘం కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లు, సమన్వయం, సేవలను పలువురు అభినందించారు. కుల బాంధవులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఐక్యతను చాటేలా వన సమారాధన నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు ఆముదాల వెంకట నరసయ్య, మోత్కూరి ధర్మారావు, కనుకుంట్ల కుమార్, గౌరవ సలహాదారులు పుట్టా శంకరయ్య, అధ్యక్షుడు వేముల ప్రసాద్ బాబు, కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, సహాయ కార్యదర్శి మాదాసి మాధవరావు, కోశాధికారి కేదాసి నవీన్, కార్యవర్గ సభ్యులు వేముల మధుకర్, సామంతుల నరేష్, మాటేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో సాయివిశ్వనాథ్ కాలనీ ఫేజ్–2 ప్రారంభం

- అన్ని మౌలిక వసతులతో సకల సౌకర్యాలు
- 300 కుటుంబాలకు నివాస వసతిలు
- మట్టి పెళ్లి వెంకటరెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, దూదిపాల వెంకటరెడ్డి

నల్లగొండ, జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 22:

నల్గొండ పట్టణ కేంద్రంలో మిర్యాలగూడ రోడ్డులో కలెక్టరేట్‌కు ఎదురుగా శ్రీ మహాలక్ష్మి కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన సాయి విశ్వనాథ్ కాలనీ ఫేజ్–2 ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు, డీటీసీపీ, నుడా ప్రమాణాలకు అనుగుణంగా, రేరా లేఅవుట్ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని అన్ని మౌలిక వసతులతో కాలనీని అభివృద్ధి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కాలనీలో 60 అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారి, 30 అడుగుల వెడల్పుతో అంతర్గత రహదారులను నిర్మించారు. రహదారుల వెంట ట్రీ గార్డ్స్, పార్కు, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్, అండర్‌గ్రౌండ్ సంప్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు. పార్కు అభివృద్ధి పనులు 80 శాతం పూర్తయ్యాయని, ప్లాట్ల మార్కింగ్, డీమార్కేషన్‌తో పాటు కాలనీ చుట్టూ ప్రహరీ గోడను నిర్మించినట్లు వివరించారు. శ్రీ మహాలక్ష్మి కన్స్ట్రక్షన్స్ గతంలోనూ నల్లగొండ పట్టణంలో పలు నివాస ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది. దేవరకొండ రోడ్డులో 22 ఎకరాల్లో గ్రీన్ సిటీ కాలనీ, 9 ఎకరాల 25 గుంటల్లో ద్వారకా నగర్, 12 ఎకరాల 12 గుంటల్లో సాయివిశ్వనాథ్ కాలనీ ప్రాజెక్టులను రూపొందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇప్పటివరకు సుమారు 300 ఇళ్ల నిర్మాణం జరగ్గా, అనేక కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు.

ప్లాట్లను సందర్శించి ఎంపిక చేసుకోవాలి

నల్లగొండ పట్టణ ప్రజలు, సొంత స్థలం కొనుగోలు చేయాలనుకునే వారు సాయివిశ్వనాథ్ కాలనీ ఫేజ్–2ను సందర్శించి అక్కడ కల్పించిన వసతులను పరిశీలించాలని నిర్వాహకులు కోరారు. తమకు అనువైన ప్లాట్లను ఎంపిక చేసుకుని సొంత ఇంటి నిర్మాణానికి ముందడుగు వేయాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మట్టి పెళ్లి వెంకటరెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, దూదిపాల వెంకటరెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారిలో పలువురు తమకు నచ్చిన ప్లాట్లను బుక్ చేసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.



లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి :



వలిగొండ మండలం వెంకటాపురం (వేములకొండ) గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న అన్నదాన సత్రం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గారు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవస్థానానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంలో భాగంగా అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. సత్రం నిర్మాణం పూర్తయితే స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అన్నదానం మహోన్నతమైన సేవా కార్యక్రమమని, భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప ఆధ్యాత్మిక సేవ అని తెలిపారు. దేవస్థాన అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు అవసరమైన సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, pacs చైర్మన్ గరిసె రవి,స్థానిక సర్పంచులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్ ,సీనియర్ నాయకులు, ఆలయ EO వెంకటయ్య,ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జున కుమార్తెను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మధిర, నవంబర్, 22, వుదయం , ప్రతినిధి:

మధిర పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకూరి నాగార్జున కుమార్తె త్రివేణి వివాహ వేడుకను పురస్కరించుకొని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం మధిరలోని నాగార్జున స్వగృహానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా పెళ్లికూతురు త్రివేణిని,కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించి,వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్, మొండితోక సుధాకర్,మాదల రామారావు,తలుపుల వెంకటేశ్వర్లు, షేక్ జహంగీర్, కర్లపూడి వాసు,పత్తిరపు సంగయ్య,సాలిక సురేష్, దోర్నాల సంతోష్,తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం రమేష్, బీఆర్ఎస్ నాయకులు పల్లపోతుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





ప్రకృతి ఒడిలో యోగ సాధకుల కార్తీక వనభోజనం

యోగ గురువు పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన

సూర్యాపేట, నవంబర్ 22 :వుదయం ప్రతినిధి

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన, వనభోజన మహోత్సవం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రముఖ యోగ గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేటలోని మీలా సత్యనారాయణ తోటలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయాన్నే యోగా సాధకులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ప్రకృతి ఒడిలో గడిపేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా యోగ గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ నిత్యం ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా సాధన ఎంత అవసరమో, ప్రకృతితో మమేకమై నిర్వహించే వన సమారాధనలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. వనభోజన మహోత్సవంలో భాగంగా ప్రకృతి వాతావరణంలో ప్రత్యేక యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి సామూహికంగా వనభోజనాలు స్వీకరించారు. కార్యక్రమంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ముఖ్య నిర్వాహకులు, సీనియర్ సాధకులు, సభ్యులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందూరు,నవంబర్ 22(వుదయం):

మండల పరిధిలోని జోగుగూడెం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఇందులో భాగంగా గ్రామానికి చెందిన వట్టి పెద్దులుకు రూ.59,000, సిలివేరు జానవికి రూ.16,000, చొప్పరి నరేష్‌కు రూ.10,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చొప్పరి యాదయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాయిల సింగవరం గ్రామంలో వైభవంగా మహా పడిపూజ

అనంతగిరి నవంబర్: 22 వుదయం



అనంతగిరి మండలం పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. గ్రామానికి చెందిన మల్లబోయిన సైదులు 18వ పడి (నారికేళ) సందర్భంగా శనివారం రాత్రి మహా పడిపూజ,అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురుస్వామి మల్లెల రమణ సమక్షంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టారు. కోదాడకు చెందిన వల్లూరమ్మ తల్లి భక్తి బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. పాటల ప్రవాహంతో కార్యక్రమ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.కోదాడ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మాలధారణ స్వాములు, గురుస్వాములు, మహిళలు, చిన్నారులు, భక్తులు, ప్రజలు తరలివచ్చారు. దీంతో వాయిల సింగారంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కార్యక్రమానికి హాజరైన స్వాములు, భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామానికి చెందిన యువకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

సిపిఐ కార్యదర్శి వీరస్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి. అనంతరం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరివిముక్తి కోసం మట్టి మనుషులు చేసిన మహోత్తరమైన పోరాటంలో తనదైన పాత్ర పోషించిన యాదగిరి రెడ్డి రజకార్ల, దొరలు జమీందారులు, జాగిర్దారులు ప్రజలపై చేస్తున్నా అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తూ యాదగిరి రెడ్డి పోరాదారని అన్నారు. సాయుధ దళాల నిర్మాణంలో ముందు నడిచిన యోధుడు అని అన్నారు. రామన్నపేట శాసనసభ్యులుగా మూడు పర్యాయాలు గెలుపొంది. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికై ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, బొడిగ సుదర్శన్, ఏఐటియుసి నాయకులు కందుకూరి సంజీవ, ఎడవల్లి వేమన్న, వింజమూరు సాయిలు, మేడూరు నరేష్, శ్యామల నరేందర్, పూడూరు నరేష్, కాటం నరసింహ,బొంగు అనిత పాల్గొన్నారు.

స్వతంత్ర సమరయోధుడు, రైతు యన్నం వెంకట్రావుకు ఘన నివాళి

మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం

మధిర, నవంబర్ ,22, వుదయం, ప్రతినిధి:



మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడుకు చెందిన దివంగత స్వతంత్ర సమర యోధుడు,రైతు యన్నం వెంకట్రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం హాజరై,వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ,దివంగత యన్నం వెంకట్రావు స్వతంత్ర సమరయోధుడిగా, రైతుగా నిరాడంబర జీవితం గడిపారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.స్వాతంత్ర్యం అనంతరం కూడా సాధారణ రైతుగా తాను పండించిన పంటను ప్రభుత్వానికి అందిస్తూ,రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు భాగస్వామిగా నిలిచేవారని తెలిపారు.శ్రమను నమ్ముకుని,నిజాయితీతో బతికిన ఆయన జీవనశైలి నేటి తరం రైతాంగానికి, యువతకు ఆదర్శమని చెప్పారు.తండ్రి ఆశయాలకు అనుగుణంగా కుమారుడు యన్నం కోటేశ్వరరావు కౌన్సిలర్‌గా ప్రజలకు సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారంలో కోటేశ్వరరావు చూపుతున్న చొరవను ప్రశంసించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి, కౌన్సిలర్ బెజ్జం రాజు పాల్గొన్నారు.

ఆదికవి మహర్షి వాల్మీకి ఆలయాన్ని నిర్మించాలి

- దేవస్థానం ఈవో దామోదర్ రావుకు వినతిపత్రం అందజేత
- భద్రాచలంలో ఘనంగా వాల్మీకి బోయల కార్తీక వనభోజనాల కార్యక్రమం
- వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప

భద్రాచలం 22/11/26 వుదయం ప్రతినిధి:



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రంలో ఆదికవి మహర్షి వాల్మీకి ఆలయాన్ని నిర్మించి, మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప కోరారు. ఆదివారం భద్రాచలంలో వాల్మీకి బోయ సామాజికవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప పాల్గొని సామాజికవర్గ నాయకులు, ప్రతినిధులతో కలిసి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ సామాజికవర్గ ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం, ఆదికవి మహర్షి వాల్మీకి ఆశయాలు, ఆయన అందించిన రామాయణ మహాకావ్య విశిష్టత గురించి నాయకులు చర్చించారు. అనంతరం గట్టు తిమ్మప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి వాల్మీకి బోయ నాయకులు, సామాజికవర్గ పెద్దలు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావును, సంబంధిత ఆలయ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. భద్రాచలం దేవస్థాన ప్రాంగణంలో ఆదికవి మహర్షి వాల్మీకి ఆలయాన్ని నిర్మించడంతో పాటు ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని రచించి ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవతా విలువలను చాటిచెప్పిన ఆదికవి మహర్షి వాల్మీకి భారతీయ ఆధ్యాత్మిక, సాహిత్య, సాంస్కృతిక చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడని పేర్కొన్నారు. దేవస్థానం అధికారులు, పాలకమండలి ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం

రియల్ ఎస్టేట్ పై అవగాహన కల్పించిన మైరాన్ మాల్ సంస్థ

సామాన్యులు సైతం పెట్టుబడులు పెట్టే అవకాశం : సీఈవో శ్యాంసుందర్

సూర్యాపేట, నవంబర్ 22 : వుదయం ప్రతినిధి



రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మైరాన్ మాల్ సంస్థ సీఈవో శ్యాంసుందర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ లో రియల్ ఎస్టేట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యులు సైతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని తమ సంస్థ కల్పిస్తోందని తెలిపారు. వికారాబాద్ లో ప్లాట్ల ప్రాజెక్టులు చేపడుతున్నామని, రంగారెడ్డి జిల్లాలోనూ విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్లాట్లు, విల్లాల కొనుగోలుతో పాటు నెలవారీ అద్దె ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఆసక్తి ఉన్నవారికి స్కూల్ ఆఫ్ రియల్ ఎస్టేట్ ద్వారా ఉచిత శిక్షణ, సర్టిఫికెట్లు అందిస్తామని పేర్కొన్నారు. మార్కెటింగ్ రంగంలో ఆసక్తి ఉన్నవారు సంస్థతో భాగస్వాములుగా చేరి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్, ట్రైనర్ పవన్ కుమార్, అడ్మిన్ జ్ఞానేశ్వర్, డాక్టర్ వడ్డేపల్లి రవికుమార్, వడ్డేపల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలమర్రి త్రికూటాలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్టకు అంకురార్పణ

- పాత స్తంభానికి ఉద్వాసన, నూతన స్తంభానికి శంకుస్థాపన
- ఈ నెల 27న పునఃప్రతిష్టా మహోత్సవం

సూర్యాపేట రూరల్, నవంబర్ 22 :వుదయం ప్రతినిధి

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని చారిత్రాత్మక పిల్లలమర్రి త్రికూటాలయ ఆవరణలో ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన మహోత్సవానికి ఆదివారం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత ధ్వజస్తంభానికి ఉద్వాసన పూజలు, నూతన ధ్వజస్తంభ పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం శివ నామ స్మరణతో మార్మోగింది.

అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, మాజీ శివాలయ కమిటీ చైర్మన్ రాపర్తి సైదులు గౌడ్ – పద్మ దంపతులు మాట్లాడుతూ నవంబర్ 27 శుక్రవారం ఉదయం 11.10 గంటలకు ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన మహోత్సవం జరగనుందని తెలిపారు. అంతకు ముందు ఈ నెల 25 బుధవారం సాయంత్రం నూతన ధ్వజస్తంభ ఊరేగింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి నాగరాజు, శివాలయాల కమిటీ చైర్మన్ కొండ వెంకన్న, మాజీ సర్పంచ్ సోమగాని లింగస్వామి, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్, మాజీ శివాలయ కమిటీ చైర్మన్లు వల్లాల సైదులు, గడ్డం వెంకటేశ్వర్లు, తూటిపల్లి సత్తయ్య, గవ్వ కేశవరెడ్డి, సత్తిరెడ్డి, చెరుకుపల్లి వెంకట్ లాల్, బంగారి శ్రీను, సందా సైదులు, మాదగోని నాగయ్య, లచ్చయ్య, సత్తయ్య, ఆనంద్, శ్రీనివాస్, నాగరాజు, శివాలయాల వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, ఆలయ అర్చకులు పత్రి హర్షవర్ధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



ధ్యానం, యోగంతో మానసిక ప్రశాంతత

పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ

నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 22:



నల్గొండ పట్టణ కేంద్రంలో ప్రస్తుత జీవన విధానంలో శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం ఎంతో అవసరమని పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ అన్నారు. ఆనందమయ జీవనం కోసం ప్రతి ఒక్కరూ అంతర్ముఖ ప్రయాణాన్ని ప్రారంభించాలని సూచించారు. శ్రీ సత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలోని రత్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత అంతర్ముఖ ఆనంద, ఆరోగ్య యోగ శిబిరంలో ఆయన మాట్లాడారు. సత్యసేవక్, ప్రేమారవింద సద్గురువులు పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ మార్గదర్శకత్వంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం కొనసాగింది. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, ఆందోళనలు, భయాలను అధిగమించేందుకు ఆధ్యాత్మిక సాధన, ధ్యానం ఎంతగానో దోహదపడతాయని గురూజీ వివరించారు. శిబిరంలో పాల్గొన్నవారు ధ్యానం, యోగ సాధనలపై అవగాహన పొందారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను గురూజీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గురూజీ, సంపత్ గురూజీ, ఇడుకుల్ల నరసింహ, లొడంగి గోవర్ధన్, రాపోలు వెంకటేశ్వర్లు గురూజీ, కంది భజరంగ్ ప్రసాద్, సింగం ప్రవీణ్ కుమార్, జి. బ్రహ్మచారి, నీలకంఠం శేఖర్, డా. ఇడికోజు శ్రీనివాసాచారి, పున్న వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, జ్యోతి, కోట్ల సైదులు, యాలాద్రి, శ్రీను, చందు, జానీ, కర్ణాకర్ గురూజీ, పొలిశెట్టి లక్ష్మయ్య, కోలా సైదులు, చిలుకూరి రామలింగం, రాచకొండ వెంకట నారాయణ, గంగాధర భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పానగల్ ఆలయంలో శాస్త్రీయ కళల విభావరి

- సంగీతం, హరికథ, కూచిపూడి నృత్య ప్రదర్శనలు
- నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ, జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 22:



పట్టణంలోని చారిత్రక పానగల్ ఛాయా సోమేశ్వరాలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీ వాగ్దేవి కళా సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. సంగీత కచేరీ, హరికథా గానం, కూచిపూడి నృత్య ప్రదర్శనలతో కళాకారులు ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కే. సాయి వల్లి నిఖిత ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'గిరిజ సుతునకు' నృత్యంతో ప్రారంభమైన ప్రదర్శనలు 'శ్రీ గణనాథ', 'శక్తి సహిత గణపతి', 'భో శంభో', 'జయ జయ దుర్గే' గీతాలకు చేసిన నృత్య రూపకాలతో కొనసాగాయి. హరికథ, శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు సైతం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప శాస్త్రీయ కళ అని పేర్కొన్నారు. నాట్యం కేవలం అడుగుల కలయిక కాదని, భావాలను పలికించే గొప్ప భాష అని అన్నారు. అభినయం, లయ, తాళం, సంగీతం మేళవింపుతో కూచిపూడి కళకు విశిష్టత ఏర్పడిందన్నారు. భావితరాలకు భారతీయ కళలను పరిచయం చేసేందుకు దేవాలయాల వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారుల్లో కళాభిరుచిని పెంపొందిస్తూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కళాత్మక ప్రతిభను వెలికితీస్తున్న శ్రీ వాగ్దేవి కళా సమితి నిర్వాహకులు, గురువుల కృషిని అభినందించారు. నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న కే. సాయి వల్లి నిఖితను ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ఎన్. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆర్. రవిచందర్, కార్యదర్శి ఎన్. ఆండాళ్, సంయుక్త కార్యదర్శి ఎ. ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఎ. సుధారాణి, సభ్యులు ఆర్. కిరణ్, డి. అనిల్, ఆలయ ఈఓ రాపోలు బాలకృష్ణ, కార్పొరేటర్ పెరికె యాదయ్య పాల్గొన్నారు.



కోదండరామాపురంలో ఇందిరమ్మ బీమా ఆన్‌లైన్ నమోదు

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా రక్షణ – తహసీల్దార్ సరిత

మునగాల, నవంబర్ 22 (వుదయం):

మండల పరిధిలోని కోదండరామాపురం గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకానికి సంబంధించి ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ విషయాన్ని తహసీల్దార్ సరిత వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ బొబ్బిలి లావణ్య వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎంపీడీవో నరేష్, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత అధికారుల సమన్వయంతో నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు చిన్నా పెద్దా తేడా లేకుండా స్వచ్ఛందంగా సహకరించి కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడ్డారని పేర్కొన్నారు. ఇందిరమ్మ బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా రక్షణ కల్పించనున్నట్లు, ఇంకా నమోదు చేసుకోని అర్హులైన వారు త్వరగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సరిత సూచించారు.



సేవా కార్యక్రమాలతోనే వేడుకలు జరుపుకోవాలి

డాక్టర్ శివలీల రెడ్డి

నిడమనూరు , వుదయం ప్రతినిధి

న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ కంబాల శివలీల రెడ్డి ఆధ్వర్యంలో, పనస కవిత–జానయ్య, బండమీది అంజయ్య సహకారంతో నల్లగొండ జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ షా లతీఫుల్లా ఖాద్రీ ఉర్సు గుట్ట వద్ద 20 మంది అభాగ్యులకు చద్దర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కంబాల శివలీల రెడ్డి మాట్లాడుతూ.. చలికాలం నేపథ్యంలో నిరాశ్రయులు, అభాగ్యులు చలితో ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని ముఖ్యమైన రోజులను సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని కోరారు. సమాజంలోని పేదలు, నిరుపేదలకు తమవంతు సహాయ సహకారాలు అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పనస జానయ్య–కవిత, బండమీది అంజయ్య సహకారం అందించారు. సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు, మర్రి శ్వేత, కవిత, బి. రజిత తదితరులు పాల్గొన్నారు.



దుర్గం శేఖర్‌కు ఘన సన్మానం

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి.. కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 22 :

ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్సీ< డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్‌ను ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్, జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ పరమేశ్వర్, ఫంటల్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ డేరా కృష్ణారెడ్డి, యువ నాయకుడు షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 7వ నేషనల్ లెవల్ కరాటే - కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ - 2026

ప్రారంభించిన గౌరవ ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ : కుంగ్–ఫూ డూ అండ్ సన్నీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ, ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ లోని వాసవి ఫంక్షన్ హాల్, గుండి రోడ్ లో 7వ నేషనల్ లెవల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే – కుంగ్ ఫూ ఛాంపియన్‌షిప్ – 2026 ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవ ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి గారు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు కరాటే, కుంగ్ ఫూ వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. ఆడపిల్లలు తప్పనిసరిగా సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి జాతీయ స్థాయి పోటీలను ఆసిఫాబాద్ లో నిర్వహించడం గర్వకారణమని, నిర్వాహకులను అభినందించారు. ఈ ఛాంపియన్ షిప్ లో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వందలాది మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ గారు, వైస్ చైర్మన్ అహమద్ గారు, గ్రాండ్ మాస్టర్ ఫౌండర్ డి. కాంతేశ్వర్ గారు, ప్రెసిడెంట్ పి. మోహన్ గారు, జనరల్ సెక్రటరీ ఆర్. శ్రీనివాస్ గారు, చైర్మన్ బి. బూమయ్య గారు, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఒరగంటి శ్రవణ్ గారు, కుదుకుడే సంతోష్ గారు, ఎం. హరికృష్ణ గారు వివిధ రాష్ట్రాల చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

గూడెం ఆలయంలో భక్తుల సందడి

836 దంపతుల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

దండేపల్లి: నవంబర్ 22 (వుదయం విలేఖరి)



తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవాలయంలో అర్చకులు ఆదివారం కార్తీక శుద్ధ త్రయోదశి సందర్భంగా విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ, పుణ్యహవాచనము, అంకురారోపణము, అగ్నిప్రతిష్ఠ,మూలమంత్ర హవనములు,బలిహరణం, తీర్థప్రసాద వితరణ,గోధూళిక సుముహూర్తమున తులసి కళ్యాణము నిర్వహించారు. భక్తులు కార్తీక పూజలు చేసుకున్నారు.రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంలో రద్దీ పెరిగింది. సత్యదేవుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. 836 మంది దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకుని స్వామివారి దర్శనం చేసుకున్నారు. మహిళలు సత్యనారాయణ స్వామి ఆలయం ముందు గుట్ట కింద ఉన్న రావిచెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు.దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. దేవస్థానం కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,ఆలయ అధికారులు వసతులు కల్పించారు.గుట్ట పరిసర ప్రాంతమంతా భక్తజన సందోహంతో నిండింది. అధికారులు,అర్చకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

ఆసిఫాబాద్ లో ఘనంగా మెగా జాబ్ మేళా

ఆసిఫాబాద్ , వుదయం ప్రతినిధి :



ఆసిఫాబాద్ లోని మోడల్ స్కూల్, కొమరం భీం చౌక్, కలెక్టర్ ఆఫీస్ రోడ్ లో మెగా జాబ్ మేళా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో 40 ప్రముఖ కంపెనీలు పాల్గొని 2000 ఉద్యోగాలను భర్తీ చేశాయి. యశోద ఫౌండేషన్, అపోలో హాస్పిటల్స్, మెడ్ ప్లస్, టాటా, మహీంద్రా, సాహితి సిస్టమ్స్ వంటి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన వందలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఎంపికైన వారికి రూ.14,000 నుండి రూ.25,000 వరకు జీతం లభించనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ గారు, వైస్ చైర్మన్ అహమద్ గారు, కంపెనీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు

అక్రమంగా పశువులను తరలిస్తున్న ముఠా పట్టివేత

18 పశువులు, 4 వాహనాలు, 6 సెల్‌ఫోన్లు, రూ.50,000 నగదు స్వాధీనం

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మొగవెల్లి గ్రామ శివారులో అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ కె. రమేష్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ ఉమేష్ మరియు పోలీస్ కానిస్టేబుళ్ల మల్లేష్, మహేందర్, పురుషోత్తంలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రెండు మోటార్ సైకిళ్లు, ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, ఒక అశోక్ లేలాండ్ వాహనం, ఒక బొలెరో మ్యాక్స్ పికప్ వాహనంలో అక్రమంగా పశువులను తరలిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులను గమనించి కొందరు పరారవగా, ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను తనిఖీ చేయగా 9 ఎద్దులు, 9 ఆవులు కలిపి మొత్తం 18 పశువులను ఎలాంటి అనుమతులు లేకుండా, అత్యంత క్రూరంగా కిక్కిరిసిన స్థితిలో తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో 18 పశువులతో పాటు 4 వాహనాలు, 6 సెల్‌ఫోన్లు, రూ.50,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న మిగిలిన వ్యక్తుల కోసం గాలింపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. రమేష్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ ఉమేష్ మరియు పోలీస్ కానిస్టేబుళ్లు మల్లేష్, మహేందర్, పురుషోత్తం పాల్గొన్నారు. ఎండి సమీర్ ,షేక్ ఫిరోజ్, ఎండి అయూబ్ ,షేక్ సమీర్, షేక్ బాబా ,దుర్గం సాయికుమార్ ,ఇప్ప శ్రీకాంత్ లు అనే ఏడుగురు పట్టుబడగా షేక్ రఫీక్ ,షేక్ బాబా ,సయ్యద్ కాజా అనే ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమ పశువుల రవాణాకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్ర రాజకీయ, అభివృద్ధి అంశాలపై కీలక చర్చలు

నూతన ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ బీఎం సందీప్‌కు శుభాకాంక్షలు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ జిల్లా నవంబర్ 22 వుదయం ప్రతినిధి



హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి నూతనంగా ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన బీఎం సందీప్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై నాయకులు చర్చించారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిసింది. పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై కూడా చర్చించినట్లు సమాచారం. పార్టీ ముఖ్య నేతల సమక్షంలో జరిగిన ఈ సమావేశం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ, సంస్థాగత కార్యకలాపాలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

తెలంగాణ అమరవీరుల స్థూపానికి ప్రత్యేక అలంకరణలు

నిడమనూరు , వుదయం ప్రతినిధి



నవంబర్ 29 దీక్షా దినోత్సవం సందర్భంగా సుందరంగా ముస్తాబు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, హాలియా మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపాన్ని సుందరంగా ముస్తాబు చేయిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, దీక్షా దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను భావితరాలకు గుర్తు చేసేలా స్థూపాన్ని అందంగా తీర్చిదిద్దడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

ప్రకృతి ఒడిలో యోగ సాధకుల కార్తీక వనభోజనం

సూర్యాపేట, నవంబర్ 22 : వుదయం ప్రతినిధి



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన, వనభోజన మహోత్సవం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ప్రముఖ యోగ గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేటలోని మీలా సత్యనారాయణ తోటలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయాన్నే యోగా సాధకులు, వారి కుటుంబ సభ్యులు, మిత్రులు పెద్ద సంఖ్యలో ప్రకృతి ఒడిలో గడిపేందుకు తరలివచ్చారు. కార్తీక మాసంలో వన భోజనాలకు విశేషమైన ప్రాధాన్యత ఉందని, ప్రకృతి ఒడిలో పచ్చని చెట్ల మధ్య కుటుంబ సభ్యులు, మిత్రులు, ఆత్మీయులతో కలిసి సమయం గడపడం వల్ల మనసుకు ప్రశాంతత, ఆనందం కలుగుతాయని యోగ గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు. ప్రకృతితో మమేకమవుతూ పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ వనభోజన మహోత్సవంలో భాగంగా ప్రకృతి వాతావరణంలో ప్రత్యేక యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాధకులు ఒకరికొకరు తమ అనుభవాలను పంచుకుంటూ, ఆత్మీయతతో కలిసిమెలిసి గడిపారు. సామూహికంగా కలిసిమెలిసి గడపడం వల్ల సభ్యుల మధ్య ఆత్మీయత, ఐక్యమత్యం పెంపొందడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పాపిరెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానంలో ప్రకృతికి ఎంతో ప్రాముఖ్యత ఉందనే సందేశాన్ని ఈ వన సమారాధన ద్వారా అందరికీ తెలియజేశారు. అనంతరం అందరూ కలిసి సామూహికంగా వనభోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అందరూ సోదరభావంతో, ఐకమత్యంతో పాల్గొని ఆనందంగా గడపాలని యోగ గురువు చాడ పాపిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ముఖ్య నిర్వాహకులు, సీనియర్ సాధకులు, సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాత దుబ్బగూడలో కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆదివాసీ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తి

వాంకిడి, నవంబర్ 22:



మండలంలోని పాత దుబ్బగూడ గ్రామంలో ఆదివాసీ పోరాట యోధుడు, జల్–జంగల్–జమీన్ నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడిన కొమురం భీం విగ్రహాన్ని ఆదివారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, అటవీ సంపద పరిరక్షణ కోసం కొమురం భీం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కొమురం భీం చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల /నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

గ్రామాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రజలకు మెరుగైన పాలనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం జెండా వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సూరారం గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి కిషన్ లతో కలిసి ప్రారంభించారు,

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్కటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించడం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం తప్పనిసరిగా ఉండాలని, గ్రామ పంచాయతీ భవనంలో కార్యదర్శి గది, సర్పంచ్ గది, సమావేశ మందిరం వంటి సదుపాయాలు ఉండటం వల్ల గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామసభలు, ఇతర సమావేశాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం దాదాపు 5.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని, ఇప్పటికే పనులు చేపట్టిన వాటికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో బిల్లుల చెల్లింపులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, వి.ఓ. భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే సుమారు 20 భవనాల నిర్మాణం పూర్తయిందని, మరో 100 భవనాల నిర్మాణం వివిధ దశలలో ఉందని తెలిపారు.

రానున్న 3, 4 నెలలలో 50 శాతం పనులు పూర్తి చేయడంతో పాటు, మిగిలిన పనులను వచ్చే సంవత్సరంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో రహదారులు, సి.సి. రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, గోదావరి పరివాహక ప్రాంతాలలో వ్యవసాయ అవసరాలకు సంబంధించిన రహదారులు, ఇతర సమస్యలను ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అంచనాలు రూపొందించి అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్య, వైద్య రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని, లక్షెట్టిపేటలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన చోట్ల ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గ్రామాలలో విద్యుత్ సదుపాయం లేని ప్రాంతాలలో కిలోమీటరు పరిధిలో విద్యుత్ స్తంభాలు అందుబాటులో ఉంటే, అక్కడి నుంచి నూతన స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు కొత్త విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్రింద రేషన్ కార్డు కలిగిన కుటుంబాలలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల సంపాదించే సభ్యులకు 5 లక్షల రూపాయల జీవిత బీమా కల్పించేందుకు గ్రామాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన వారిని నమోదు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 10 వేల 360 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షల 50 వేల కొత్త పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. వృద్ధాప్య పెన్షన్లు మినహా మిగిలిన అర్హత కలిగిన కేటగిరీలకు కొత్త పెన్షన్లు అందించడం జరిగిందని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారికి కూడా నిబంధనల ప్రకారం పెన్షన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను దశల వారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో అవసరమైన సి సి రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ పనులు, విద్యుత్ సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ల విషయంలో అర్హులైన వారు ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారి వివరాలను పరిశీలించి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీకి సొంత భవనం నిర్మించుకోవడం అభినందనీయమని, ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్‌ను అభినందించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మిగిలిన పనులను దశల వారీగా చేపట్టి, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన దళిత బహుజన నాయకులు

మంథని, నవంబర్ 22: వుదయం ప్రతినిధి



ప్రతి ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ బహుజన నాయకులు, ప్రముఖ న్యాయవాది కొరివి వేణు గోపాల్ ఇచ్చిన పిలుపునకు మంథనిలో స్పందన లభించింది. ఆ పిలుపు మేరకు ఆదివారం మంథని పట్టణంలో దళిత బహుజన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవితం, ఆశయాలు, రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషి గురించి మాట్లాడారు. కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి తగరం శంకర్ లాల్, బీసీ నాయకులు ఆకుల రాజబాపు, సీనియర్ దళిత నాయకులు అప్పాల పోచమల్లు, ఎడ్ల కిష్టయ్య, మంథని లక్ష్మణ్, కన్నూరి బాపన్న, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, జంజర్ల గట్టయ్య, లింగయ్య, దర్మేందర్, కోటయ్య, గడ్డం లక్ష్మీ నారాయణ, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన కేంద్రం (రీడింగ్ రూమ్) ప్రారంభం

ఎస్ డి ఎఫ్ నిధుల 4 లక్షల రూపాయలతో నిర్మించిన అధ్యయన కేంద్రాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల పట్టణ సి ప్రభాకర్ గ్రంథాలయం పక్కన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్ డి ఎఫ్) నిధుల నుంచి 4 లక్షల రూపాయలు కేటాయించి నిర్మించిన అధ్యయన కేంద్రం (రీడింగ్ రూమ్) పనులు పూర్తి కావడంతో ఆదివారం ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు మాజీ శాసనసభ్యులు చాడ వెంకట్ రెడ్డి తో కలిసి అధ్యయన కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని విద్యార్థుల జీవితాల్లో గ్రంథాలయాలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు విద్యార్థులు నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా ఈ అధ్యయన కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం తనకు కేటాయించిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్ డి ఎఫ్) నిధుల నుంచి 4 లక్షల రూపాయలు కేటాయించి నట్లు తెలిపారు మంజూరైన నిధులతో పనులు పూర్తి చేసి నేడు విద్యార్థులు యువతకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు విద్యార్థులకు ఈ అధ్యయన కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు విద్యార్థులు మొబైల్ ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయించకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇలాంటి అధ్యయన కేంద్రాలు ఎంతో తోడ్పాటును అందిస్తాయని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రభుత్వం ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ స్థానిక కౌన్సిలర్ రుద్ర సుజాత శ్రీనివాస్ పలువురు కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు విద్యార్థులు యువత గ్రంథాలయ నిర్వాహకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో ఎంఎస్ లతీఫీ 40 ప్రవేశ పరీక్ష 70 మంది విద్యార్థుల హాజరు

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల పట్టణంలోని నౌనిహాల్ హై స్కూల్‌లో ఆదివారం ఎంఎస్ లతీఫీ 40 ప్రవేశ పరీక్ష నిర్వహించారు ఈ పరీక్షకు కోరుట్లతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన 70 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు ఎంఎస్ లతీఫీ 40 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది కోరుట్లలోని నౌనిహాల్ హై స్కూల్‌ను పరీక్షా కేంద్రంగా ఏర్పాటు చేశారు 10వ తరగతి విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం వారి భవిష్యత్తు లక్ష్యాల సాధనకు ప్రోత్సాహం అందించడం ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

వార్డ్ మెంబర్స్ ఫోరం మంథని మండల అధ్యక్షుడిగా జంగం సుమన్

మంథని, నవంబర్ 22 వుదయం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశానుసారం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పట్ల మోహన్ అధ్యక్షతన, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ సంతోష్ కుమార్ సొప్పరి ఆధ్వర్యంలో మంథని మండల వార్డ్ మెంబర్స్ ఫోరం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంథని మండల వార్డ్ మెంబర్స్ ఫోరం అధ్యక్షులుగా జంగం సుమన్ ను, మండల మహిళా అధ్యక్షురాలిగా కొత్త మౌనిక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జంగం సుమన్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన మంథని మండల వ్యాప్తంగా ఉన్న 34 గ్రామాల సహచర వార్డు సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. వార్డు సభ్యుల హక్కులు, గ్రామాల అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల జాబితా బహిర్గతం చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ

వుదయం రుద్రంగి



రుద్రంగి మండల కేంద్రంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను పూర్తి వివరాలతో సహా బహిర్గతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్లు ఎవరికి మంజూరయ్యాయో, ఏ గ్రామంలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయో అధికారులు స్పష్టంగా ప్రకటించడం లేదని ఆరోపించారు. జాబితా బయటకు రాకపోవడంతో అర్హులైన పేదల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.అర్హులైన నిరుపేదలు, దళితులు, వెనుకబడిన వర్గాల వారికి ఇళ్లు దక్కాల్సి ఉండగా, జాబితాలో గోప్యత పాటించడం వల్ల అనర్హులకు లబ్ధి చేకూరే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే గ్రామాల వారీగా, వార్డుల వారీగా మంజూరైన లబ్ధిదారుల పేర్లను గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద, మండల కార్యాలయం వద్ద ప్రదర్శించాలని కోరారు. ఏ ఫిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అర్హులైన వారి పేర్లు తొలగించి ఉంటే తిరిగి పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల మంజూరులో ఎలాంటి పక్షపాతానికి, అక్రమాలకు తావు ఇవ్వవద్దని అధికారులను హెచ్చరించారు.అర్హులకు న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ తరపున పోరాటం కొనసాగిస్తామని దయ్యాల నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగారపు గంగాధర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు దయ్యాల నరేష్, కార్యవర్గ సభ్యులు లింగాల రోహిత్, రావట్ల లింగం, లింగంపల్లి సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులు!

ముత్తారం నవంబర్ 22(వుదయం ప్రతినిధి):



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొలిపాక విజయ–రమేష్ దంపతుల కుమార్తె బిందు,అభిలాష్ వివాహ వేడుకకు ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, వివాహ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి, వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్కం ప్రభాకర్,ముత్తారం మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు ఆకోజ్ అశోక్,తోడేటి శశికుమార్,ఉప్పు శంకర్,ఎల్లంకి సత్యనారాయణ,కేతిరి సదయ్య,యూత్ నాయకుడు అంబటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలి

యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 22 :



భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ లక్ష్యంగా బేల మండలం మసాలా కే గ్రామపంచాయతీ పరిధిలోని బోర్గావ్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆదివారం ఇంటింటికీ వెళ్లి ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృథాగా బయటకు వెళ్లనివ్వకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకించాలని సూచించారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగి బోర్లు, బావుల్లో నీటి నిల్వలు మెరుగుపడతాయని తెలిపారు. నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని, బోర్గావ్ గ్రామాన్ని నీటి సంరక్షణలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుగత్ రావు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సునీత కుటుంబానికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన దళిత సంఘాల నేతలు

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 22 :



రిమ్స్ ఆసుపత్రిలో కవల పిల్లలను కోల్పోయిన బోరేకర్ సునీత కుటుంబానికి అండగా నిలిచి, ఉపాధి కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు దళిత సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. నెల రోజులు గడవకముందే బాధిత కుటుంబానికి ఉద్యోగం, నివాస సౌకర్యం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫోన్ ద్వారా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వైస్ చైర్మన్ దుర్గం శేఖర్‌తో పాటు దళిత సంఘాల నాయకులు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి పెద్దన్నలా అండగా నిలిచిన కలెక్టర్ చర్యలను అభినందించారు. కార్యక్రమంలో బోరేకర్ రాజ్‌కుమార్, శాన్వి పోతరాజ్, బుధవ్య, మల్లన్న, ధోని రాజు, బాయి ప్రేమలత, దళిత జేఏసీ అధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞశీల్, డీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు కే. పరమేశ్వర్, సోన్ కాంబ్లే జితేందర్, మేకల జితేందర్, మాధస్తు మహేందర్, లింగంపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ సునీల్‌కుమార్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 22 :



సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మి డబ్బులు చెల్లించి సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని ఆదిలాబాద్ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్‌కుమార్ సూచించారు. పెట్టుబడులపై అధిక లాభాలు, తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. ఇటీవల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు సైబర్ మోసాల కేసుల్లో బాధితులు కోల్పోయిన మొత్తంలో రూ.2.50 లక్షలు బ్లాక్ చేసినట్లు తెలిపారు. మొదటి ఘటనలో పెట్టుబడుల పేరుతో ఓ మహిళ నుంచి రూ.3,47,543 వసూలు చేయగా, అందులో రూ.2 లక్షలు బ్లాక్ చేశారు. మరో ఘటనలో రూ.5 లక్షల రుణం ఇప్పిస్తామని నమ్మించి ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఛార్జీల పేరుతో రూ.1,95,006 వసూలు చేయగా, అందులో రూ.50 వేలు బ్లాక్ చేసినట్లు వెల్లడించారు. గుర్తుతెలియని లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీ, పిన్, బ్యాంకు వివరాలను ఇతరులకు వెల్లడించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని కోరారు.

ఇందూరుకు చేరుకున్న అయ్యప్ప ప్రచార రథం..

స్వాగతం పలికిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్:



భాగ్యనగరంలో డిసెంబర్ 12న నిర్వహించే అయ్యప్ప కోటి నామార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రచార రథం ఆదివారం ఇందూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి అయ్యప్ప స్వామి కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అయ్యప్ప స్వామి నామాన్ని కోటి సార్లు జపించే బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పేర్కొన్నారు. మాలధారణ చేసిన ప్రతి అయ్యప్ప స్వామికి మంచి అవకాశం అన్నారు. ఇందూరు నుంచి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రచార రథంతో పాటు పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మఠం పవన్, ఆగమయ్య గురుస్వామి, పార్శి రాజేందర్, రాజేష్ స్వామి, అయ్యప్ప సేవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

అయిలాపూర్ సర్పంచ్ తండ్రి మృతి అంతిమయాత్రలో జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ తండ్రి ఆదివారం మృతి చెందారు విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హుటాహుటిన అయిలాపూర్ గ్రామానికి వెళ్లి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ అంతిమయాత్రలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మాజీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ మాజీ కేడిసిసి డైరెక్టర్ నగునూరి గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



29న రౌండ్ టేబుల్ సమావేశం

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

సిర్పూర్ టి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పునర్నిర్మాణంకై–భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా ఈనెల 29 న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగ సంఘం భవనం,కాగజ్ నగర్ పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు.ఈ సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ...నేడు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బెజ్జూర్ మండల కేంద్రములోని బుద్దవిహార్ లోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించాము. అనంతరం మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి.స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిపాలనా యంత్రాంగం తక్షణం స్పందించి సిర్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీ మంజూరు చేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై కార్యాచరణ కోసం ఈ నెల 29 నాడు జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లాకు చెందిన మేధావులు, ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు,విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, దళిత బహుజన ప్రజా సంఘాలు,అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు పాల్గొని ప్రసంగిస్తారు.బెజ్జూర్ లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సర్పంచులు కొండ రాం ప్రసాద్, దుర్గం సరోజ పూర్వ విద్యార్థులు కోట ఆనంద్, రాజేష్ ,అరుణ్,కామెర తిరుపతి, విద్యార్థి నిరుద్యోగ జేఏసి జిల్లా అధ్యక్షులు దుర్గం వినోద్, దుర్గం మహేష్,రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



టీం భార్గవ్ అన్న ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 22 :

జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని నిరుపేదలు, వృద్ధులకు అండగా నిలిచేందుకు టీం భార్గవ్ అన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడలో గల వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సేవలో భాగంగా ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు అందజేసి, చలి నుంచి ఉపశమనం పొందేందుకు తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వృద్ధులకు అవసరమైన సమయంలో అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవత్వం, ఆప్యాయత, సహకార భావన పెంపొందుతాయని పేర్కొన్నారు. వృద్ధాశ్రమంలోని పెద్దలతో కొంత సమయం గడుపుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు దినేష్, జ్యోతి, టీం భార్గవ్ అన్న సభ్యులు శ్రావణి దేశ్‌పాండే, ఐనేని దీపక్‌రావు, నలిమేల నవీన్‌రెడ్డి, భూతం శ్రీనివాస్, బండి నరసింహాచారి, దినేష్ గౌడ్, వేముల నాగరాజు, పిడుగు స్వామి యాదవ్, ఎల్చాల కృష్ణ, సంగేవార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకున్న పూర్వ విద్యార్థులు

**కోరుట్ల నవంబర్ 22

జాతరకు ముస్తాబైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం

జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

వుదయం రుద్రంగి

రాజన్నసిరిసిల్లా జిల్లా రుద్రంగి మండలకేంద్రం లోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం జాతరకు ముస్తాబైంది.ప్రతి సంవత్సరం కార్తిక పౌర్ణమి పురష్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర మహోత్సవం జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది.ఈ నెల 23వ తేదీన సోమవారం స్వామి వారి కళ్యాణం,24వ తేదీన మంగళవారం తిరునాళ్ళు,జాతర,అన్నదానం సాయంత్రం నాగవెల్లి,రాత్రి నిత్య వైష్ణవులచే యక్షగానం,25వ తేదీ బుధవారం స్వామి వారి రథోత్సవం జరుగనుంది. ఈ సందర్భముగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటి చెర్మెన్ సామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.ప్రతి సంవత్సం కార్తిక మాసంలో స్వామి వారి జాతర ఘనంగా జరుగు తుందని, ఇట్టి జాతరకు మూడు జిల్లాల భక్తులు వస్తారని, వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసామ న్నారు.ఇట్టి జాతర మహోత్సవానికి సహకరిస్తున్న దాతలకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపారు.జాతర మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి జాతరను విజయ వంతం చేయాలని కోరారు. జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.సర్పంచ్ గండి నారాయణ,మార్కెట్ చైర్మన్ చెలకల తిరుపతి, మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,మాజీ ఆలయ చైర్మన్ కొమిరె శంకర్,మాజీ ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తరే మనోహర్,వార్డు మెంబర్లు పుదారి మహిపాల్, పుట్కపు మహిపాల్, ఆత్మ కమిటి డైరెక్టర్ కట్కూరి దాసు,ఎస్సిసెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్,ఇందిరమ్మకమిటీ మెంబర్ తరే లింగం,ఆలయ కమిటీ సభ్యులు,ఈర్ణం నవీన్,గు గ్గిళ్ల తిరుపతి,లావుడ్య జలంధర్,అర్ముర్ నర్సయ్య,పి ట్టల జీవన్, ఉప్పులూటి రవి,సందీప్,గంగోత్రి,కంటే



స్వామి,పోగుల మహేష్,లింగంపెల్లి నర్సయ్య, మామిడిపెల్లి నర్సయ్య, పిసరి శ్రీనివాస్, ఇప్ప మల్లేశం,పరంకుశం అచ్చుత్, పాల్గొని జాతర ఏర్పాట్లను పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కోడిపెల్లి గోపాల్ రెడ్డి

కోరుట్ల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి)

రెండు రోజుల క్రితం కోరుట్లలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన గుగ్గిల లక్ష్య కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి యజేశారు ఈ పరామర్శలో భారతీయ జనతా పార్టీ కథలా పూర్ మండల అధ్యక్షులు మాల్యాల మారుతి నాయకులు గంగారెడ్డి జిల్లా సత్యం మిట్టపెల్లి లింగారెడ్డి నవీన్ పెంట భూమేష్ సునీల్ లు పాల్గొని బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .



అర్హులైన లబ్ధిదారులందరికి పింఛన్ మంజూరు చేయాలి

- **నిలుపుదల చేసిన పెన్షన్లను వెంటనే మంజూరు చేయండి**
- **పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కు లేఖ రాసిన హనుమాండ్ల జయశ్రీ**

జగిత్యాల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుమారు 6 సంవత్సరాల నుండి పింఛన్ కొరకు వేచి చూస్తున్న పింఛన్ దారులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా జగిత్యాల జిల్లాలో మొత్తం 18,955 మంది పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకోగా అందులో కేవలం 11,516 మంది లబ్దిదారులకు మాత్రమే పింఛన్ మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగింది ఇంకా 7,439 మందికి పింఛన్ మంజూరి ఇవ్వకపోవడం బాధాకరం ఇందులో ఒంటరి మహిళలు వితంతువులు దివ్యాంగులు పైలేరియా బాదితులు గీత కార్మికులు చేనేత కార్మికులు పించన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు కాని వీరిలో 7,439 మంజారి కాక పోవడం ఇందులో ముఖ్యంగా చేనేత కార్మికులే సుమారు 2300 మంది ఉండటంతో రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితులలో ఉన్న చేనేత కార్మికులకు మంజూరు ఇవ్వక పోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది ఇప్పటికైనా దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికులు అందరికి పించన్ మంజూరు చేసి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలని వారి అందరి పక్షాన మనవి చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు.



ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కదలాలి

- **వీహెచ్‌పీ ఆధ్వర్యంలో హిత చింతక్ కరపత్రం ఆవిష్కర ణ**
- **ధర్మపురిలో ఘనంగా వీ హెచ్‌పీ సభ్యత్వ నమోదు ప్రారంభం**

ధర్మపురి,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):

హిందూ ధర్మ పరిరక్షణ, సంఘటనా బలోపేతమే లక్ష్యంగా విశ్వహిందూ పరి షత్ వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మపు రిలోహిత చింతక్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ప్రఖండం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో నిర్వహించిన ఈ కార్య క్రమంలో నాయకులు హిత చింతక్ కరపత్రాన్ని ఆవిష్కరించి,కార్యకర్తలకు సభ్య త్వ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణ కోసం ప్రతి హిందువూ ఐక్యంగా ముందుకు రావాలని, వీహెచ్‌పీ చేపడు తున్న హితచింతక్ అభియాన్‌లో భాగస్వాములు కావాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్ర మంలో వీహెచ్‌పీ సామాజిక సమరసత ప్రాంత టోలీ సభ్యులు అల్లం దుర్గాప్ర సాద్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, మండల అధ్యక్షులు మామిడాల రవికుమార్,



నగర కార్యదర్శి వెలగందుల బుచ్చన్న, నగర సహకార్యదర్శి వెల గందుల రవి,మండల స త్సంగ్ ప్రముఖ్ చీపిరిశెట్టి దేవేందర్, మాతృమండలి మండల సంయోజక్ సంఘీ మంజుల,బండి రమాదేవి, బజరంగ్‌దళ్ ప్రఖండ్ సం యోజక్ కాశెట్టి హరీష్,నగ ర సంయోజక్ అసం సురేష్, వీహెచ్‌పీ బుగ్గారం మండల బాధ్యులు సాన మల్లేశం, బీజేపీ పట్టణ ప్రధాన కార్య దర్శి తీర్మాండాసు సత్యనా రాయణ, పొజ్జల చిన్నన్న, శ్యామ్ రావు, నాగులు,రంగు శ్రీధర్,ఏడ్ల రాజేశం,రామస్వామి,జక్కుల లింగా రెడ్డి, బెజ్జారపు గంగాధర్, నరేందర్, సుశాంత్, నాగ తేజ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అందుబాటులో ఆరోగ్య శిబిరాలు

మల్యాల మండలం నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు చందనోత్సవం సందర్భంగా మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)అధికారి డా. శ్రీజ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేశారు. భక్తుల దర్శనార్థం రెండు శిబిరాలను ఏర్పటు చేసి , 24 గంటల వైద్య సేవాలు అందిచ్చేలా చర్యలు తీసుకున్నారు. హెల్త్ సూపవైసర్లు రమణమ్మ , రాజమ్మ ప్రతి మందు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు.ఈ ఆరోగ్య శిభిరంలో ANM జమున , ఆశ సిబ్బంది, పాల్గొన్నారు.



డయాబెటిక్ రెటినోపతి అవగాహన కార్యక్రమంలో

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

హైదరాబాద్ లోని నియో రెటీనా ఐ కేర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయాబెటిక్ రెటినోపతి అవేర్‌నెస్ వాక్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసన స భ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా మధుమేహం కారణంగా కంటి చూపుపై కలిగే ప్రభావాలు డయా బెటిక్ రెటినోపతి సమస్యను ముందస్తుగా గుర్తించడం క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం సకాలంలో వైద్య చికిత్స పొందడం యొక్క ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు మధుమేహ బాధితులు కంటి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కంటి చూపును కాపాడుకోవడానికి నిరంతర



వైద్య పరీక్షలు ఎంతో అవసరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు.

లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీసులు

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణంలో గల వివిధ లాడ్జీలను ఆదివారం కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కొమ్ము తిరుపతి సబ్ ఇన్స్పెక్టర్ జి శ్యామ్ రాజ్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా లాడ్జిల్లా రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి లాడ్జీలలో బస చేస్తున్న వ్యక్తుల వివరాలు వారి గుర్తింపు పత్రాలు రిజిస్టర్లను పరిశీలించారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని లాడ్జి నిర్వాహకులకు సూచించారు అను మానాస్పద వ్యక్తులు లేదా గుర్తు తెలియని వ్యక్తులు లాడ్జిలలో బస చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు లాడ్జిలలో ఎలాంటి చట్ట విరుద్ధ కార్య క్రమాలు ఉపయోగించకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎవరైనా లాడ్జిలలో చట్ట విరుద్ధ కార్యక లాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే వారిపై వారికి సహకరించిన



వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సిఐ కొమ్ము తిరుపతి తెలిపారు

చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందజేత

- **మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడికృష్ణారావు**

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను కోరుట్ల పట్టణ 21వ 2వ వార్డులలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ స్థానిక కౌన్సిలర్లు సహనాజ్ సుల్తాన్ రిజ్వాన్ ఉమెరా కౌసర్



నాయకులు రిజ్వాన్ వానిద్ పలువురు కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు లబ్ధిదారులు స్థానిక మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి గౌడ్ కు ఇటీవల కుమారుడు జన్మించడంతో ఆదివారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో గల వారి స్వగృహానికి వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించి చిన్నారిని దీవించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక మంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపా ధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు భారతీయ జనతా పార్టీలు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ వాదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



విద్యుత్ షాక్ తో మూగ జీవి మృతి

మంథని రూరల్:

విద్యుత్ షాక్ తో మూగ జీవి మృతి చెందిన సంఘటన మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఖానాపూర్ గ్రామానికి చెందిన దాసరి ధర్మేందర్ యెక్క పాడిపశువు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడిపశువు ధర సుమారుగా 70 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు. తన కళ్ళ ముందు కలియతిరిగినటువంటి పాడిప శువు మృతి చెందడంతో ధర్మేందర్ తీవ్ర బాధను వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రేస్ లో బంగారు పతకం సాధించిన తాటిపల్లి గురుకుల విద్యార్థిని..!!

మల్యాల మండలం నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

మెట్పల్లి మండలం లోని వెంపేటలో జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రేస్ లో భాగంగా అండర్-18 బాలికల 4 కిలో మీటర్ల విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆర్.మనీషా బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు. బంగారు పతకం సాధించిన మనిషతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు మధులిక ను సర్పంచ్, ఉప సర్పంచ్,ఉపాధ్యాయులు అభినందించారు.



పంచమి పర్వదినం ప్రత్యేక పల్లకి సేవ స్వామి వారికి పంచామృత అభిషేకం

జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

భానువాసరే కార్తిక మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేపట్టారు . ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్ర దాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మా నుభవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ సూర్య భగవానుకి పంచామృత అభిషేకాలు సామూహిక ఆదిత్య హృదయం పారయాణం అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు అనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేపట్టారు అనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈకార్య క్రమంలో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ సహాయ కోశాధికారి గోపి.మేనేజింగ్ ట్రస్టి గట్టు రాజేందర్ ఎలిమేల సత్యనారాయణ రవీందర్ సత్యం రావు అశోక్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ శుభాకాంక్షలు హాజరైన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్ ప్రతినిధి

పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరైన మాజీ శాసనస భ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు నూతన వధూవరులను ఆశీర్వ దించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం – పెద్దంపేట గ్రామం: వనిత – సదాశివరెడ్డి గారి కుమార్తె వివాహ వేడుకకు రెడ్డి ఫంక్షన్ హాల్‌లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కాల్వ శ్రీరాంపూర్ మండలం – కిష్టంపేట గ్రామం: జీల అంజలి యాదవ్ గారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతు లను ఆశీర్వదిం చారు పూసాల ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిం చిన సందవేన తిరుపతి యాదవ్ గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఓదెల మండలం – మడక గ్రామం: నోముల రాణి గారి (దివంగత సదా రెడ్డి గారి కుమార్తె) వివాహ వేడుక కాట్న పెళ్లిలోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సుల్తానాబాద్ మండలం – గర్రెపల్లి గ్రామం: కటకం వెంకటమ్మ – రామచంద్రం గారి వివాహ వేడుక కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నిర్వ హించగా హాజరై నూతన దంపతుల ఈ కార్యక్రమాల్లో ఆయా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

సుల్తానాబాద్ ప్రతినిధి

శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసం తోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు ఆదివారం పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల రోడ్లో ఉన్న శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి చేరుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణకు అయ్యప్ప స్వాములు గణ స్వాగతం పలికారు అనంతరం శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలఅందరిపై



ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వామి పాలకమండలి మరియు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**
- **అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌కు రూ. 5 కోట్లు**
- **జనవరి చివరిలో నాలెడ్జ్ సెంటర్‌కు శంకుస్థాపన**
- **ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ మహాసభ**

పెద్దపల్లి,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

దళితుల సంక్షేమం,అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారికి రావాల్సిన హక్కులు,సంక్షేమ పథకాలను ఈ ప్రాంతానికి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్,పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో స్వర్ణోత్సవ మహాసభను స్వర్ణోత్సవ కమిటీ ఛైర్మన్,సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య,స్వర్ణోత్సవ కమిటీ కన్వీనర్ మైస రాజేష్, వైస్ ఛైర్మన్ లంక సదయ్య,సమన్వయకర్త కుక్క అశోక్,కో-కన్వీనర్ పొనుగంటి రాజనర్సు,సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొంకూరి మధు,అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్,పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకురి శంకర్,జిల్లా బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి సిపిఐ నేత తాండ్ర సదానందం హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్న చిరకాల డిమాండ్‌ను త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.సంక్రాంతి పండుగ



మునవి చేస్తున్నట్లు హనుమాండ్ల జయశ్రీ తెలిపారు అదేవిధంగా దివ్యాం గులకు సదరం సర్టిఫికేట్ల కాలం చెల్లడంతో తిరిగి రేనివల్ కొరకు దరఖాస్తు చేసుకోగా వారికి కొత్త సర్టిఫి కెట్ లు మంజూరు చేయడం ఆలస్యం కావడంతో వాళ్లంద రికీ కూడ మంజూరి లభించ లేదు వారికి సదరం సర్టిఫికేట్లు ఇచ్చి వారందరికి కూడ పించన్ మంజూరు ఇవ్వాలని వారందరి పక్షానా మనవి చేస్తున్నట్లు జయశ్రీ తెలిపారు వితంతువులు ఒంటరి మహిళలు గీత కార్మికులు కూడా ప్రతి ఒక్కరు అర్హులైనప్పటికి పించన్ మంజూరు కాకపోవడంతో కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న వారి కలలు నేరవేర్చాలని వారి కుటుంబాలకు ఆసరా కల్పించాలని పింఛన్ దారులందరి పక్షానా మనవి చేస్తున్నట్లు తెలిపారు పించన్ మంజూరి కాక పోవడానికి కారణాలు కూడ ఏమి ఇవ్వకుండా ఆన్లైన్లో చూస్తే నో రికార్డ్ అని చూపడంతో ప్రతి ఒక్కరు ఆందోళనకు గురవు తున్నారు కావున వెను వెంటనే నిలుపుదల చేసిన అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్ లు మంజూరి చేసి వారి ఆందోళనను తగ్గించాలని వారందరి పక్షానా మనవి చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు.

ఘనంగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ వేడుకలు

పెద్దపల్లి, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభను ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహిం చారు. సంఘం ఐదు దశాబ్దాల ప్రస్థానాన్ని పురస్కరించుకొని నిర్వహిం చిన ఈ వేడుకలకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు బాపయ్య బొంకూరు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు,సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం కల్పించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. విద్య, చైతన్యం, సంఘటిత శక్తితోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఐదు దశాబ్దాలుగా సామాజిక చైతన్యం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియా డారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు, సమానత్వ భావన లను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పెద్దపల్లిలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని సుమారు రూ.5కోట్ల వ్యయంతో నిర్మించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అదేవిధంగా బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా ఆచరణలోకి రావాలని, విద్యా రంగంలో వెనుకబడిన వర్గాలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం 50 సంవత్సరాల ప్రస్థానం, సామాజిక ఉద్యమాల్లో సంఘం పాత్రను పలువురు వక్తలు గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసంపల్లి వాసు, లంక సదయ్య, ఎన్జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్, ఆరెల్లి మల్లేష్, ఆరపల్లి మోహన్ ఈర్ల స్వరూప ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, అం

జాతరకు ముస్తాబైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం

జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

వుదయం రుద్రంగి

రాజన్నసిరిసిల్లా జిల్లా రుద్రంగి మండలకేంద్రం లోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం జాతరకు ముస్తాబైంది.ప్రతి సంవత్సరం కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర మహోత్సవం జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది.ఈ నెల 23వ తేదీన సోమవారం స్వామి వారి కళ్యాణం,24వ తేదీన మంగళవారం తిరునాళ్ళు,జాతర,అన్నదానం సాయంత్రం నాగవెల్లి,రాత్రి నిత్య వైష్ణవులచే యక్షగానం,25వ తేదీ బుధవారం స్వామి వారి రథోత్సవం జరుగనుంది. ఈ సందర్భముగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటి చెర్మెన్ సామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.ప్రతి సంవత్సం కార్తిక మాసంలో స్వామి వారి జాతర ఘనంగా జరుగు తుందని, ఇట్టి జాతరకు మూడు జిల్లాల భక్తులు వస్తారని, వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.ఇట్టి జాతర మహోత్సవానికి సహకరిస్తున్న దాతలకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపారు.జాతర మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి జాతరను విజయ వంతం చేయాలని కోరారు. జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.సర్పంచ్ గండి నారాయణ,మార్కెట్ చైర్మన్ చెలకల తిరుపతి, మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,మాజీ ఆలయ చైర్మన్ కొమిరె శంకర్,మాజీ ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తర్రే మనోహర్,వార్డు మెంబర్లు పుదారి మహిపాల్, పుట్కపు మహిపాల్, ఆత్మ కమిటి డైరెక్టర్ కట్కూరి దాసు,ఎస్సిసెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ తర్రే లింగం,ఆలయ కమిటీ సభ్యులు,ఈర్ల౦ నవీన్,గుగ్గిళ్ల తిరుపతి,లావుడ్య జలంధర్,అర్మూర్ నర్సయ్య,పిట్టల జీవన్,ఉప్పలూటి రవి,సందీప్,గంగోత్రి,కంటే



స్వామి,పోగుల మహేష్,లింగంపెల్లి నర్సయ్య, మామిడిపెల్లి నర్సయ్య, పిసరి శ్రీనివాస్, ఇప్ప మల్లేశం,పరంకుశం అచ్చుత్, పాల్గొని జాతర ఏర్పాట్లను పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కోడిపెల్లి గోపాల్ రెడ్డి

కోరుట్ల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి)

రెండు రోజుల క్రితం కోరుట్లలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన గుగ్గిల లక్ష్మ కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మాల్యాల మారుతి నాయకులు గంగారెడ్డి జిల్లా సత్యం మిట్టపెల్లి లింగారెడ్డి నవీన్ పెంట భూమేష్ సునీల్ లు పాల్గొని బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .



అర్హులైన లబ్ధిదారులందరికి పింఛన్ మంజూరు చేయాలి

- **నిలుపుదల చేసిన పెన్షన్లను వెంటనే మంజూరు చేయండి**
- **పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కు లేఖ రాసిన హనుమాండ్ల జయశ్రీ**

జగిత్యాల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుమారు 6 సంవత్సరాల నుండి పింఛన్ కొరకు వేచి చూస్తున్న పించన్ దారులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా జగిత్యాల జిల్లాలో మొత్తం 18,955 మంది పించన్ కొరకు దరఖాస్తు చేసుకోగా అందులో కేవలం 11,516 మంది లబ్దిదారులకు మాత్రమే పించన్ మంజూరి పత్రాలు ఇవ్వడం జరిగింది ఇంకా 7,439 మందికి పించన్ మంజూరి ఇవ్వకపోవడం బాదాకరం ఇందులో ఒంటరి మహిళలు వితంతువులు దివ్యాంగులు పైలేరియా బాదితులు గీత కార్మికులు చేనేత కార్మికులు పించన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు కాని వీరిలో 7,439 మంజారి కాక పోవడం ఇందులో ముఖ్యంగా చేనేత కార్మికులే సుమారు 2300 మంది ఉండటంతో రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితులలో ఉన్న చేనేత కార్మికులకు మంజూరు ఇవ్వక పోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది ఇప్పటికైనా దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికులు అందరికి పించన్ మంజూరు చేసి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలని వారి అందరి పక్షాన మనవి చేస్తున్నట్లు హనుమాండ్ల జయశ్రీ తెలిపారు అదేవిధంగా దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్ల కాలం చెల్లడంతో తిరిగి రేనివల్ కొరకు దరఖాస్తు చేసుకోగా వారికి కొత్త సర్టిఫికెట్ లు మంజూరు చేయడం ఆలస్యం కావడంతో వాళ్లంద రికీ కూడ మంజూరి లభించ లేదు వారికి సదరం సర్టిఫికేట్లు ఇచ్చి వారందరికి కూడ పించన్ మంజూరు ఇవ్వాలని వారందరి పక్షానా మనవి చేస్తున్నట్లు జయశ్రీ తెలిపారు వితంతువులు ఒంటరి మహిళలు గీత కార్మికులు కూడా ప్రతి ఒక్కరు అర్హులైనప్పటికి పించన్ మంజూరు కాకపోవడంతో కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న వారి కలలు నేరవేర్చాలని వారి కుటుంబాలకు ఆసరా కల్పించాలని పింఛన్ దారులందరి పక్షానా మనవి చేస్తున్నట్లు తెలిపారు పించన్ మంజూరి కాక పోవడానికి కారణాలు కూడ ఏమి ఇవ్వకుండా ఆన్లైన్లో చూస్తే నో రికార్డ్ అని చూపడంతో ప్రతి ఒక్కరు ఆందోళనకు గురవు తున్నారు కావున వెను వెంటనే నిలుపుదల చేసిన అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్ లు మంజూరి చేసి వారి ఆందోళనను తగ్గించాలని వారందరి పక్షానా మనవి చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు.



ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కదలాలి

- **వీహెచ్‌పీ ఆధ్వర్యంలో హిత చింతక్ కరపత్రం ఆవిష్కర ణ**
- **ధర్మపురిలో ఘనంగా వీ హెచ్‌పీ సభ్యత్వ నమోదు ప్రారంభం**

ధర్మపురి,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):

హిందూ ధర్మ పరిరక్షణ, సంఘటనా బలోపేతమే లక్ష్యంగా విశ్వహిందూ పరి షత్ వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మపు రిలోహిత చింతక్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ప్రఖండం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో నిర్వహించిన ఈ కార్య క్రమంలో నాయకులు హిత చింతక్ కరపత్రాన్ని ఆవిష్క రించి,కార్యకర్తలకు సభ్య త్వ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణ కోసం ప్రతి హిందువూ ఐక్యంగా ముందుకు రావాలని, వీహెచ్‌పీ చేపడు తున్న హితచింతక్ అభియాన్‌లో భాగస్వాములు కావాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్ర మంలో వీహెచ్‌పీ సామాజిక సమరసత ప్రాంత టోలీ సభ్యులు అల్లం దుర్గాప్ర సాద్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, మండల అధ్యక్షులు మామిడాల రవికుమార్,



నగర కార్య దర్శి వెలగందుల బుచ్చన్న, నగర సహకార్యదర్శి వెల గందుల రవి.మండల స త్సంగ్ ప్రముఖ్ చీపిరిశెట్టి దేవేందర్, మాతృమండలి మండల సంయోజక్ సంఘీ మంజుల,బండి రమాదేవి, బజరంగ్‌దళ్ ప్రఖండ్ సం యోజక్ కాశెట్టి హరీష్,నగ ర సంయోజక్ అసం సురేష్, వీహెచ్‌పీ బుగ్గారం మండల బాధ్యులు సాన మల్లేశం, బీజేపీ పట్టణ ప్రధాన కార్య దర్శి తీర్మాందాసు సత్యనా రాయణ, వొజ్జల చిన్నన్న, శ్యామ్ రావు, నాగులు,రంగు శ్రీధర్, ఏర్ల రాజేశం,రామస్వామి,జక్కుల లింగా రెడ్డి, బెజ్జారపు గంగాధర్, నరేందర్, సుశాంత్, నాగ దేవ్, నాగ తేజ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్ తో మూగ జీవి మృతి

మంథని రూరల్:

విద్యుత్ షాక్ తో మూగ జీవి మృతి చెందిన సంఘటన మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఖానాపూర్ గ్రామానికి చెందిన దాసరి ధర్మేందర్ యెక్క పాడిపశువు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడిపశువు ధర సుమారుగా 70 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు. తన కళ్ళ ముందు కలియతిరిగినటువంటి పాడిప శువు మృతి చెందడంతో ధర్మేందర్ తీవ్ర బాధను వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రేస్ లో బంగారు పతకం సాధించిన తాటిపల్లి గురుకుల విద్యార్థిని..!!

మల్యాల మండలం నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)



మెట్పల్లి మండలం లోని వెంపేటలో జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రేస్ లో భాగంగా అండర్–18 బాలికల 4 కిలో మీటర్ల విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆర్.మనీషా బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు. బంగారు పతకం సాధించిన మనిషతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు మధులిక ను సర్పంచ్, ఉప సర్పంచ్,ఉపాధ్యాయులు అభినందించారు.

ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

సుల్తానాబాద్ ప్రతినిధి



శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసం తోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు ఆదివారం పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల రోడ్లో ఉన్న శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి చేరుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణకు అయ్యప్ప స్వాములు గణ స్వాగతం పలికారు అనంతరం శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలఅందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వామి పాలకమండలి మరియు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తులకు అందుబాటులో ఆరోగ్య శిబిరాలు

మల్యాల మండలం నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు చందనోత్సవం సందర్భంగా మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)అధికారి డా. శ్రీజ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తుల దర్శనార్థం రెండు శిబిరాలను ఏర్పటు చేసి , 24 గంటల వైద్య సేవాలు అందిచ్చేలా చర్యలు తీసుకున్నారు. హెల్త్ సూపవైసర్లు రమణమ్మ , రాజమ్మ ప్రతి మందు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు.ఈ ఆరోగ్య శిబిరంలో ANM జమున , ఆశ సిబ్బంది, పాల్గొన్నారు.



పంచమి పర్వదినం ప్రత్యేక పల్లకి సేవ స్వామి వారికి పంచామృత అభిషేకం

జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)



భానువాసరే కార్తిక మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేపట్టారు . ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్ర దాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మా నుభవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ సూర్య భగవానుకి పంచామృత అభిషేకాలు సామూహిక ఆదిత్య హృదయం పారయాణం అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు అనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేపట్టారు అనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈకార్య క్రమంలో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ మొండ్రాల శ్రీనివాస్ సహాయ కోశాధికారి గోపి.మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్ ఎలిమేల సత్యనారాయణ రవీందర్ సత్యం రావు అశోక్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**
- **అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌కు రూ. 5 కోట్లు**
- **జనవరి చివరిలో నాలెడ్జ్ సెంటర్‌కు శంకుస్థాపన**
- **ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ మహాసభ**

పెద్దపల్లి,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)



దళితుల సంక్షేమం,అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారికి రావాల్సిన హక్కులు,సంక్షేమ పథకాలను ఈ ప్రాంతానికి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో స్వర్ణోత్సవ మహాసభను స్వర్ణోత్సవ కమిటీ చైర్మన్,సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య,స్వర్ణోత్సవ కమిటీ కన్వీనర్ మైస రాజేష్, వైస్ చైర్మన్ లంక సదయ్య,సమన్వయకర్త కుక్క అశోక్,కో-కన్వీనర్ పొనుగంటి రాజనర్సు,సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొంకూరి మధు,అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్,పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకురి శంకర్,జిల్లా బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి సిపిఐ నేత తాండ్ర సదానందం హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్న చిరకాల డిమాండ్‌ను త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.సంక్రాంతి పండుగ ముగిసిన వెంటనే,జనవరి చివరి నాటికి రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నాలెడ్జ్ సెంటర్ భవనానికి శంకు స్థాపన చేస్తామని ప్రకటించారు.ప్రతిపాదిత స్థలంపై ఏదైనా కోర్టు వివాదం ఉన్నట్లయితే,ఇప్పటికే ఆర్డీఓ,కలెక్టర్లకు సమాచారం సేకరించాలని సూచించామని,అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేసి మంత్రులు శ్రీధర్ బాబు,లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహ కూడళ్ల అభివృద్ధిపై మాట్లాడుతూ,ఇప్పటికే బస్టాండ్,డిపో వైపులా రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని పేర్కొన్నారు. మంచిర్యాలలోని పాత పార్లమెంట్ భవనం ఆకృతిలో ఉన్న ఐలాండ్ తరహాలో పెద్దపల్లి,సుల్తానాబాద్ అంబేద్కర్ విగ్రహ కూడళ్లను ఆధునీకరిస్తామని చెప్పారు.ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లోపు సుల్తానాబాద్‌లో కాంస్య విగ్రహం,సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తామని,పెద్దపల్లి కూడలి డిజైన్‌పై 15–20 రోజుల్లో నిర్ణయం తీసుకుని చెబితే రూ.50 లక్షలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.సుమారు 30 ఏళ్ల క్రితం తాను రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన సమయంలో ఒక ఎస్సీ,ఎస్టీ కేసు విషయంలో మామిడిపల్లి బాపయ్య చూపిన చొరవను, ఆయన నిబద్ధతను ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ ప్రాంతంలో బాపయ్య వంటి గొప్ప వ్యక్తి ఉండటం గర్వకారణమని కొనియాడుతూ, 50 ఏళ్ల వేడుక లను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినం దనలు తెలిపారు.

డయాబెటిక్ రెటినోపతి అవగాహన కార్యక్రమంలో

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

హైదరాబాద్ లోని నియో రెటీనా ఐ కేర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయాబెటిక్ రెటినోపతి అవేర్‌నెస్ వాక్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనస భ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా మధుమేహం కారణంగా కంటి చూపుపై కలిగే ప్రభావాలు డయా బెటిక్ రెటినోపతి సమస్యను ముందస్తుగా గుర్తించడం క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం సకాలంలో వైద్య చికిత్స పొందడం యొక్క ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు మధుమేహ బాధితులు కంటి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కంటి చూపును కాపాడుకోవడానికి నిరంతర



వైద్య పరీక్షలు ఎంతో అవసరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు.

ఘనంగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ వేడుకలు

పెద్దపల్లి, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)



ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభను ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. సంఘం ఐదు దశాబ్దాల ప్రస్థానాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకలకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు బాపయ్య బొంకూరు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు,సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం కల్పించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. విద్య, చైతన్యం, సంఘటిత శక్తితోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఐదు దశాబ్దాలుగా సామాజిక చైతన్యం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు, సమానత్వ భావనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పెద్దపల్లిలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని సుమారు రూ.5కోట్ల వ్యయంతో నిర్మించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అదేవిధంగా బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా ఆచరణలోకి రావాలని, విద్యా రంగంలో వెనుకబడిన వర్గాలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం 50 సంవత్సరాల ప్రస్థానం, సామాజిక ఉద్యమాల్లో సంఘం పాత్రను పలువురు వక్తలు గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసంపల్లి వాసు, లంక సదయ్య, ఎన్జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్, ఆరెల్లి మల్లేష్, ఆరపల్లి మోహన్ ఈర్ల స్వరూప ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీసులు

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణంలో గల వివిధ లాడ్జీలను ఆదివారం కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కొమ్ము తిరుపతి సబ్ ఇన్స్పెక్టర్ జి శ్యామ్ రాజ్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా లాడ్జిల్లా రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి లాడ్జీలలో బస చేస్తున్న వ్యక్తుల వివరాలు వారి గుర్తింపు పత్రాలు రిజిస్టర్లను పరిశీలించారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని లాడ్జి నిర్వాహకులకు సూచించారు అను మానాస్పద వ్యక్తులు లేదా గుర్తు తెలియని వ్యక్తులు లాడ్జిలలో బస చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు లాడ్జిలలో ఎలాంటి చట్ట విరుద్ధ కార్య క్రమాలు ఉపయోగించకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎవరైనా లాడ్జిలలో చట్ట విరుద్ధ కార్యక లాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే వారిపై వారికి సహకరించిన



వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సిఐ కొమ్ము తిరుపతి తెలిపారు

చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందజేత

- **మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడికృష్ణారావు**

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను కోరుట్ల పట్టణ 21వ 2వ వార్డులలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ స్థానిక కౌన్సిలర్లు సహనాజ్ సుల్తాన్ రిజ్వన్ ఉమెరా కౌసర్



నాయకులు రిజ్వన్ వాసిద్ పలువురు కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు లబ్ధిదారులు స్థానిక మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ శుభాకాంక్షలు హాజరైన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్ ప్రతినిధి

పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరైన మాజీ శాసనస భ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు నూతన వధూవరులను ఆశీర్వ దించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం – పెద్దంపేట గ్రామం: వనిత – సదాశివరెడ్డి గారి కుమార్తె వివాహ వేడుకకు రెడ్డి ఫంక్షన్ హాల్‌లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కాల్వ శ్రీరాంపూర్ మండలం – కిష్టంపేట గ్రామం: జీల అంజలి యాదవ్ గారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతు లను ఆశీర్వదిం చారు పూసాల ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిం చిన సందవేన తిరుపతి యాదవ్ గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఓదెల మండలం – మడక గ్రామం: నోముల రాణి గారి (దివంగత సదా

పల్స్ పోలియో సూపర్ సక్సెస్,98.5% లక్ష్యం పూర్తి



83,384 మంది చిన్నారులకు చుక్కల మందు పంపిణీ.. నేడు, రేపు ఇంటింటి సర్వే: డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య

హనుమకొండ, నవంబర్ 22
(వుదయం జిల్లా ప్రతినిధి) :

జిల్లాలో సబ్ నేషనల్ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన బూత్‌ల ద్వారా ఐదేళ్లలోపు చిన్నారులు 83,384 మందికి పోలియో చుక్కలు వేసి, 98.5 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ అప్పయ్య తెలిపారు.

క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ:
కార్యక్రమ నిర్వహణను డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కమలాపూర్, ఆత్మకూరు, శాయంపేట, నడికూడ, వంగర, ముల్కనూర్, గోపాల్‌పూర్, ఇనవోలు, కొండపర్తి, కడిపికొండ, దామెర, వేలేరు పీహెచ్‌సీలతో పాటు పోచమ్మకుంట, సోమిడి, బోడగుట్ట యూపీహెచ్‌సీలు, కాజీపేట రైల్వే స్టేషన్, హనుమకొండ బస్టాండ్ కేంద్రాల్లో ఆయన తనిఖీలు నిర్వహించారు. వ్యాక్సిన్ నాణ్యత (వీవీఐం స్థితి), కోల్డ్ చైన్ నిర్వహణ, వేలిపై మార్కింగ్ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. రాష్ట్ర పరిశీలకులు ఫణీంద్ర జోషి న్యూ శాయంపేట, ఎల్కతుర్తి, గోపాల్‌పూర్, వంగర పోలియో బూత్‌లను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ రాజిత, డాక్టర్ శ్రీకృష్ణారావు, డాక్టర్ మురళి, డాక్టర్ జ్ఞానేశ్వర్ తమ పరిధిలోని కేంద్రాలను పర్యవేక్షించారు.

నేడు, రేపు ఇంటింటి సర్వే:
బూత్‌లకు రాలేకపోయిన మిగిలిన 1.5 శాతం చిన్నారులను గుర్తించేందుకు సోమ, మంగళవారాల్లో (రేపు, ఎల్లుండి) వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారని డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు.

ఇందిరమ్మ జీవిత బీమా ని సద్వినియోగం చేసుకోవాలి: జెడ్పి సిఈవో

చెన్నారావుపేట. నవంబర్. 22 .
(వుదయం ప్రతినిధి):



చెన్నారావు పేట మండలం ఇందిరమ్మ జీవిత బీమాని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సిఈవో అన్నారు. అక్కల్ చెడ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ జీవిత బీమా ఆన్లైన్ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీ సిఈవో ఏమార్వో అభిద్ అలీ లు హాజరై మాట్లాడారు.. వారు మాట్లాడుతూ ఇందిరమ్మజీవిత బీమా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని కుటుంబంలో రేషన్ కార్డు ఉన్నా ఇంటి పెద్ద గాని కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేస్తోందని ఈ ఇన్సూరెన్స్ ని కుటుంబ సభ్యులు ఎవరిని ప్రతిపాదిస్తే వారికి ఇన్సూరెన్స్ చేస్తోందని 1859 ఏళ్ల లోపు కుటుంబ పెద్ద ప్రమాద వషాత్తు గాని సాధారణ మరణం గాని సంభవిస్తే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అందించి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు అన్నారు.ఆన్లైన్ పోర్టల్ లో ఎలాంటి సమస్య ఉన్నా అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చెస్తామని వారు అన్నారు ..ఈ కార్యక్రమంలో ఎంపిపో జగదీశ్ సంబంధిత అధికారులు ఆర్ఐ రషీద్ పంచాయతీ కార్యదర్శి వీరన్న జిపివో నర్సింహా స్వామి ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్,నాయకులు బాధవత్ పెద్ద వీరు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు ఇస్లావత్ స్వరూప వీరు మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలు చిలుక రామక్క మైనార్టీ సెల్ మండల ప్రాధాన కార్యదర్శి షేక్ కయాజ్ రాంసింగ్ అనిల్ సేవియా ఎల్లయ్య మహిళలు రహీమోనీసా బేగం రవళి రజిత పద్మ రజిత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కురుమళ్ళ శ్రీనివాస్

భూపాలపల్లి నవంబర్ 22
(వుదయం ప్రతినిధి):



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని అమ్మ గార్డెన్లో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంఘ సభ్యులు మురారి సది దంపతుల కూతురు ప్రత్యూష ప్రవీణ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్ ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ కమిటీ సభ్యులు సోన్నాయి వెంకం మల్లయ్య, మురారి సాంబయ్య,మురారి కుమార్, మురారి రవి, మేడిపల్లి పెద్ద సారయ్య, చిన్న సారయ్య, ఓదేలు, ముల్కనూరి రాజు, దామెర సది, జిల్లా నాయకులు చేరాల రాజు, సుదర్శన్, కర్కపల్లి రవి, యూత్ నాయకులు మేడిపల్లి శివకోటి, ముత్యాల రాజు మురారి కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్స్ ఫోరం మండల అధ్యక్షుడిగా నయీముద్దీన్ ఎన్నిక

భూపాలపల్లి, నవంబర్ 22
(వుదయం విలేకరి):



వార్డు మెంబర్ ఫోరం మహాదేవపూర్ మండల అధ్యక్షుడిగా మహమ్మద్ నయీముద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం వార్డు సభ్యుల ఫోరం మహదేవపూర్ మండల ఇంచార్జ్ పడాల రాజమౌళి ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్ల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గ ఇంచార్జ్ మారపల్లి కృష్ణమూర్తి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రమణ కుమార్ పాల్గొన్నారు వారి సమక్షంలో మహాదేవపూర్ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ మహమ్మద్ నయీముద్దీన్ ను వార్డ్ మెంబర్ ఫోరం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదే క్రమంలో ప్రధాన కార్యదర్శిగా రెవెల్లి రాకేష్, ఉపాధ్యక్షుడిగా గోగుల నగేందర్‌ను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహమ్మద్ నయీముద్దీన్‌కు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులను ఐక్యం చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి,హక్కుల పరిరక్షణకు కృషిచేయాలని ఆకాంక్షించారు.తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న వార్డు సభ్యులందరికీ మహమ్మద్ నయీముద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.అందరినీ కలుపుకొని ఫోరం అభివృద్ధికి, వార్డు సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల నుంచి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బేగ్లూర్‌లో కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

ఇద్దరు పట్టివేత ఆరుగురు పరారీ
3 పుంజులు, 6 బైక్‌లు స్వాధీనం
మహదేవపూర్,నవంబర్ 22
(వుదయం ప్రతినిధి):



బేగ్లూర్ గ్రామంలో కోడిపందేల స్థావరంపై దాడులు నిర్వహించినట్లు మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగ్లూర్ గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సిబ్బంది కోడిపందేల స్థావరంపై నిర్వహించగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పిడుగు తిరుపతి, మల్హర్ ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కవేటి రమేష్,లను అదుపులోకి తీసుకున్నట్లు.బేగ్లూర్ గ్రామానికి చెందిన కారు గణేష్, కారు శ్రీకాంత్, కొయ్యల దాసు,ఆకుల వెంకన్న, కారు మల్లయ్య, సూరారం గ్రామానికి చెందిన రాకేష్,అనే ఆరుగురు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు అని వెల్లడించారు. సంఘటన స్థలం నుండి మొబైల్ ఫోన్లు2 (రెడ్‌మీ 1, వివో 1), నగదు రూ.500, ద్విచక్ర వాహనాలు 6, కోడి పుంజులు 3. లను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు ఈ ఘటనకు సంబంధించి పట్టుబడిన ఇద్దరితో పాటు పరారైన ఆరుగురిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని,ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 8712658116 లేదా డయల్ 112 నంబర్లకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

మండల కమిటీ భారతీయ జనతా యువమోర్చా ప్రకటించిన

*** భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మండల అధ్యక్షుడు కడవెండి మహేష్**
పర్వతగిరి , నవంబర్ 22
(వుదయం ప్రతినిధి):



భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) పర్వతగిరి మండల కమిటీ అధ్యక్షులు కడవెండి మహేష్ ప్రకటించారు. పర్వతగిరి బీజేపీ మండల అధ్యక్షుడు హర్షవత్ వినోద్ సూచనల మేరకు మండల కమిటీలో వివిధ బాధ్యతలకు సభ్యులను నియమించినట్లు ప్రకటించారు.నూతన కమిటీలో మండల ఉపాధ్యక్షులుగా నద్దునూరి మురళి,పిడుగు రాజశేఖర్,గడ్డీ అరుణ్, కల్లేపు ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శులుగా వేమునూరి మణితేజ, తాటికాయల సతీష్, కార్యదర్శులుగా బత్తు విజేందర్, గోదారి అజయ్, తక్కలపల్లి రంజిత్, గొల్లపల్లి రాకేష్, మండల కోశాధికారిగా మియాపురపు వేణు, కార్యాలయ కార్యదర్శిగా వనరాసి రాకేష్ నియమితులయ్యారు. అలాగే మండల సోషల్ మీడియా బాధ్యతలను బల్లె అభిరామ్, మన్ కీ బాత్ బాధ్యతలను గుర్రం సాయి హేమంత్, మండల అధికార ప్రతినిధులుగా బొల్లం రాకేష్, బిమాని మధుకర్, మండల కార్యవర్గ సభ్యులుగా దొనికెన రాజశేఖర్, కిన్నెర రమేష్, గిరికతుల భరత్, గన్నె నవీన్, రసూరి రాకేష్ నియమితులయ్యారు.
నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

ఏనుగల్లు లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

గ్రామ సర్పంచ్ తొర్రి పద్మ
పర్వతగిరి , నవంబర్ 22
(వుదయం ప్రతినిధి):



పర్వతగిరి మండలం ఏను గల్లు గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా ఆదివారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయం లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ కార్యక్రమం, బీమా పథకం పోస్టర్లు,కరపత్రాలను గ్రామ సర్పంచ్ తొర్రి పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తొర్రి పద్మ మాట్లాడుతూ.. కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.ఐదు లక్షల జీవిత బీమా అందించడమే ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు భూమి ఆస్తులు లేని కుటుంబాలకు సైతం జీవిత బీమా భరోసా కల్పించాలనే గొప్ప ఆలోచనతో ఈ పథకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు.18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని, కుటుంబంలో ఎవరిని ప్రధాన సభ్యుడిగా ఎంపిక చేసుకోవాలో వారే నిర్ణయించుకోవచ్చని సూచించారు. బీమా ఎవరి పేరిట ఉండాలి.. నామినీ ఎవరు ఉండాలో నిర్ణయం తీసుకోవాలని,నామినీ ఒక్కరు లేదా ఎందరు అయినా పెట్టుకోవచ్చని తెలిపారు.గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఫోన్ నంబర్ తో హెల్ప్ డెస్క్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ కు మెసేజ్ వస్తుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు , పంచాయతీ కార్యదర్శి, గ్రామ పరిపాలన అధికారి, పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా దరఖాస్తులు ఆన్లైన్ పరిశీలన

ఇందిరమ్మ జీవిత బీమా ని సద్వినియోగం చేసుకోవాలి.
*** పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి**
పర్వతగిరి , నవంబర్. 22 .
(వుదయం ప్రతినిధి):



పర్వతగిరి మండలం వడ్లకొండలో ఇందిరమ్మ జీవిత బీమాని ప్రజలందరు సద్వినియోగం పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ దెక్క సునీత కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ జీవిత బీమా ఆన్లైన్ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహసీల్దార్ టీ. వెంకటస్వామి లు హాజరై మాట్లాడారు.. వారు మాట్లాడుతూ ఇందిరమ్మజీవిత బీమా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని కుటుంబంలో రేషన్ కార్డు ఉన్నా ఇంటి పెద్ద గాని కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేస్తోందని ఈ ఇన్సూరెన్స్ ని కుటుంబ సభ్యులు ఎవరిని ప్రతిపాదిస్తే వారికి ఇన్సూరెన్స్ చేస్తోందని 1859 ఏళ్ల లోపు కుటుంబ పెద్ద ప్రమాద వషాత్తు గాని సాధారణ మరణం గాని సంభవిస్తే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అందించి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు అన్నారు.ఆన్లైన్ పోర్టల్ లో ఎలాంటి సమస్య ఉన్నా అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చెస్తామని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ రఘు వంశీ వర్క్ ఇన్స్పెక్టర్ పంశీ వార్డు సభ్యులు రావుల యాకలక్ష్మి ,నరకుడు సాంబరాజు , సింగార బోయిన సంధ్య , పల్లె రజిత , ఎండీ. యాకుబ్ పాషా , ఓరుగొండ సతీష్ , కుమార్ కారోబార్ చింతకాయల రమేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.రజిత వి ఓ ఏ లు బి.కవిత వి.ఐలయ్య అంగన్వాడిని టీసర్ ఎలీషా ఆశ వర్కర్స్ స్వప్న, వి.లక్ష్మి మరియు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

సి సి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

నడికూడ, నవంబర్ 22
(వుదయం ప్రతినిధి):



నడికూడ మండల కేంద్రంలో అభివృద్ధి పనులలో భాగంగా ఎస్సీ సబ్ ప్లాన్ కిందమంజూరైనసిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కుడ్ల మనోహర్రావు ప్రారంభించారు సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా రహదారుల సౌకర్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని అన్నారు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, గ్రామ అధ్యక్షురాలు లక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎంపీ వంశీకృష్ణ ముందు ప్రజల విన్నపాలు



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 22 (వుదయం జిల్లా ప్రతినిధి):

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో ఆదివారం పర్యటించగా వారి సమస్యలను పరిష్కరించాలంటూ ప్రజలు వినతి పత్రాల ద్వారా విన్నపాలు విన్నవించుకున్నారు.మహదేవపూర్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్యకమ్యూనిటీ హాల్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణను కాటారం, మహదేవపూర్ మండలాలకు చెందిన పలువురు కలిసి తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం ద్వారా కోరగా, మరొకరు తమ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి సహకరించాలని వినతి పత్రం ద్వారా కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ వంశీకృష్ణ త్వరలోనే తమ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గ్రామాల ప్రగతితోనే దేశం పురోగతి సాధిస్తుంది



లక్షెట్టిపేట, నవంబర్ 22
(వుదయం న్యూస్):

గ్రామాల ప్రగతితోనే దేశం పురోగతి సాధిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఆదివారం లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సూరారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులను త్వరగా మంజూరు చేస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ భవనాలు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరంఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన సీసీ రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జెండా వెంకటాపూర్‌లో సొంత పంచాయతీ భవనం నిర్మించుకోవడం అభినందనీయమని సర్పంచ్ ఎల్తాపు సుధాకర్‌ను ప్రశంసించారు. మిగిలిన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ కిషన్, సర్పంచ్ ఎల్తాపు సుధాకర్, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీఓ అనిల్ కుమార్, సర్పంచులు నలిమేల రాజు, దుమ్మని సత్తన్న, రాందాస్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, నాయకులు దొంత నర్సయ్య, పూర్ణ చందర్ రావు, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్సిపాలిటీల్లో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా

వ్యాపార సముదాయాల్లో తప్పనిసరిగా పార్కింగ్ వసతులు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)
22 నవంబర్ 2026



జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.
శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పట్టణాల్లో వాహనాల రద్దీ పెరుగుతున్నేపథ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యాపార సముదాయాలన్నింటిలో నిబంధనల ప్రకారం ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వాహనాలను రహదారులపై ఇష్టానుసారంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కింగ్ నిబంధనలు ఉల్లంఘించే వ్యాపార సంస్థలు, వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వ్యాపార సముదాయాలు నిబంధనలను పాటిస్తున్నాయా లేదా అన్నది సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే అన్ని వ్యాపార సముదాయాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన పటిష్టమైన అగ్నిమాపక భద్రతా వ్యవస్థలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. పట్టణ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, రహదారులపై వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, వెంకట మాధవ రావు, ఖైరుసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెలికాం రైల్వే అడ్వైజరీ బోర్డు మెంబర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎంపీ వంశీకృష్ణ

భూపాలపల్లి, నవంబర్ 22
(వుదయం విలేకరి):



ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ కి గురైన మల్హర్ మండలానికి చెందిన నాయకులకు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ టెలికాం రైల్వే అడ్వైజరీ బోర్డు మెంబర్లకు నియామక పత్రాలను ఆదివారం అందజేశారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలంలోని కొయ్యూరు గ్రామంలో పర్యటించి కాకా వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఇటీవల కొయ్యూరు గ్రామంలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీతో పాటు పాల్గొన్న లకావత్ సవేందర్, లకావత్ లక్ష్మి, దేవి భూమయ్య, కలీంలను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ గురైన నలుగురికి టెలికాం, రైల్వే శాఖల అడ్వైజరీ బోర్డు మెంబర్లుగా కాకా విగ్రహం ముందు నియామక పత్రాలను అందజేశారు. గిరిజన మహిళగా తనకు అవమానం జరిగిన చోటే ఎంపీ వంశీకృష్ణ తన సోదరిగా భావించి చీర, సారె అందించినట్లుగా నాకు టెలికాం బోర్డు అడ్వైజరీ మెంబర్‌గా పదవి ఇచ్చి గౌరవించినందుకు కొయ్యూరు నాలుగవ వార్డు సభ్యురాలు లక్ష్మి ఎంపీ వంశీకృష్ణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా టెలికాం,రైల్వే శాఖల అడ్వైజరీ బోర్డు మెంబర్లు ఎంపీ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రామాలయంలో అయ్యప్ప స్వామి మాలధారణ



41 రోజుల మండల దీక్షకు సిద్ధమైన భక్తులు...
మంచిర్యాల/ రామకృష్ణాపూర్ /
నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) :

రామకృష్ణాపూర్ పట్టణంలోని రామాలయం ప్రాంగణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 20 మంది అయ్యప్ప స్వామి భక్తులు వేద పండితులు అంబా ప్రసాద్, శరత్ అయ్యగారు ఆధ్వర్యంలో గురుస్వాముల రమేష్, నర్సింగ్ గౌడ్ ల సమక్షంలో నిష్ట, నియమాలతో అయ్యప్ప మాలలు ధరించారు.మాలధారణ కార్యక్రమంతో రామాలయం ఆవరణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్ప స్వామి మాలలు ధరించిన స్వాములతో పాటు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు చేసిన 'స్వామియే శరణం అయ్యప్ప' నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.మాలధారణతో ప్రారంభమయ్యే అయ్యప్ప దీక్ష అత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. మాల ధరించిన స్వాములు 41 రోజుల పాటు మండల దీక్షను ఆచరిస్తారు. ఈ కాలంలో బ్రహ్మచర్యం పాటిస్తూ, సాత్విక ఆహారం తీసుకుంటూ,ప్రతిరోజూ తెల్లవారుజామున నిద్రలేచి స్నానం చేసి అయ్యప్ప స్వామిని పూజించడం, భజనలు చేయడం, నిత్యం స్వామి నామస్మరణలో గడపడం దీక్షలో భాగంగా ఉంటుంది.దీక్షా కాలంలో భక్తులు క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం, భక్తి భావంతో జీవిస్తూ కఠినమైన నియమాలను పాటిస్తారు.అనంతరం శబరిమలలోని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని ఇరుముడితో పవిత్రమైన యాత్రను కొనసాగిస్తారు.అయ్యప్ప దీక్ష కేవలం ఆచారం మాత్రమే కాకుండా భక్తిలో, సమానత్వంలో, క్రమశిక్షణలో, ఆధ్యాత్మిక చింతనలో మనిషిని తీర్చిదిద్దే పవిత్ర మార్గమని భక్తులు విశ్వసిస్తారు. ఈ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి



11వ వార్డు కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్
పరకాల టౌన్, నవంబర్ 22
(వుదయం ప్రతినిధి) :

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, వార్డు పరిధిలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఐదు జడల ఈత చెట్టు.. భక్తుల కొంగుబంగారంగా లింగుపల్లి ఎల్లమ్మ తల్లి



దుబ్బాక ప్రతినిధి (మిరుదొడ్డి), నవంబర్ 22, వుదయం: ఆధ్యాత్మికతకు ప్రకృతి అద్భుతం తోడైతే ఆ ప్రదేశం భక్తుల మనసుల్లో చెరగని ముద్ర వేస్తుంది. అలాంటి విశిష్టతను సంతరించుకున్న పుణ్యక్షేత్రం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం. భక్తుల నమ్మకానికి ప్రతీకగా వెలుగొందుతున్న ఈ ఆలయం నేడు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. ఈ దేవస్థానం ప్రత్యేకతను చాటుతూ భక్తుల రాకపోకలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒకే మొదలు నుంచి ఐదు జడలుగా విస్తరించిన అరుదైన ఈత చెట్టు ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రకృతి ఒడిలో కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని ఈ చెట్టు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. చెట్టు మొదలు ఒక్కటే అయినా పైభాగంలో ఐదు వేర్వేరు జడలుగా విస్తరించి ఉండటం ప్రకృతి సృష్టించిన అద్భుతంగా కనిపిస్తోంది. ఈ అరుదైన చెట్టు భక్తులను ఎంతగానో ఆకర్షిస్తోంది. ఈ అరుదైన చెట్టును అమ్మవారి మహిమగా స్థానిక భక్తులు భావిస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఈ చెట్టు ప్రత్యేక దర్శనీయ స్థలంగా మారింది. అమ్మవారి సన్నిధిలో ఈ ప్రకృతి అద్భుతాన్ని వీక్షించడం తమకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని భక్తులు చెబుతున్నారు. ఈ విశ్వాసమే ఆలయానికి భక్తుల తాకిడిని పెంచుతోంది. సుమారు ఐదు దశాబ్దాల క్రితం వెలసిన ఈ దేవస్థానం భక్తుల విశ్వాసం, గ్రామస్తుల సహకారంతో క్రమంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. గత పదేళ్లుగా ఆలయ అభివృద్ధి పనులు, మెరుగైన వసతులతో దేవస్థానం రూపురేఖలు మారాయి. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు లింగుపల్లికి చేరుకుని రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటున్నారు. ఈ వృద్ధి భక్తుల ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది. భక్తులు తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, కష్టాలు తొలగి మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థిస్తూ మొక్కులు సమర్పించుకుంటున్నారు. నెరవేరిన కోరికలకు కృతజ్ఞతగా తిరిగి వచ్చి మొక్కులు చెల్లించుకోవడం ఇక్కడ భక్తుల సంప్రదాయంగా కొనసాగుతోంది. మంగళవారం, గురువారం, ఆదివారం ఆలయానికి భక్తుల రాక అధికంగా ఉంటుంది. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఒడిబియ్యం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

అంతర్జాతీయ క్రీడా వేదికపై సంగారెడ్డి జిల్లా బిడ్డ సత్తా!





జహీరాబాద్ నవంబర్ 22 (వుదయం) జహీరాబాద్, నవంబర్ 22: ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపించారు ఝరాసంగం మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగ క్రీడాకారిణి మొగుడంపల్లి లక్ష్మి. అంతర్జాతీయ క్రీడా వేదికపై భారతదేశం తరఫున బరిలోకి దిగిన ఆమె రజత పతకం సాధించారు. ఈ విజయంతో తెలంగాణ రాష్ట్రంతో పాటు సంగారెడ్డి జిల్లా గర్వపడుతోంది. ఆమె విజయం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం నుంచి మొత్తం నలుగురు క్రీడాకారులు ఈ అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. వారిలో సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి ఉండటం విశేషం. ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన దివ్యాంగ మహిళ అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఆమె పతకం సాధించడం జిల్లాకు గర్వకారణంగా మారింది. శ్రీలంకలోని రత్నపురలో నవంబర్ 19, 20 తేదీల్లో రెండవ దక్షిణాసియా పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్-2026 నిర్వహించారు. ఈ పోటీల్లో భారత మహిళల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచింది. జట్టు నేపాల్, బంగ్లాదేశ్ జట్లను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టుతో తలపడింది. ఫైనల్ తొలి సెట్‌లో భారత్ 21 పాయింట్లతో విజయం సాధించింది. రెండో సెట్‌లో శ్రీలంక 18 పాయింట్లతో గెలిచింది. నిర్ణయాత్మక సెట్‌లో శ్రీలంక విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. భారత జట్టు రజత పతకాన్ని, నేపాల్ జట్టు కాంస్య పతకాన్ని సాధించాయి. పారా త్రోబాల్ పితామహుడిగా పేరుగాంచిన వరల్డ్ పారా త్రోబాల్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. అల్బర్ట్ ప్రేమ్‌కుమార్ చేతుల మీదుగా భారత జట్టు రన్నరప్ ట్రోఫీని అందుకుంది. ఈ విజయానికి సహకరించిన ఇండియన్ టీం కోచ్ సింగారపు బాబుకు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరిగింది. ఈ ఘనత గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగ క్రీడాకారులకు కొత్త ఆశలు నింపుతోంది. లక్ష్మి సాధించిన విజయంతో నర్సాపూర్ గ్రామం పేరు శ్రీలంక వరకు మారుమోగింది. ఝరాసంగం మండలం, జహీరాబాద్ నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా ప్రజలు ఆమె విజయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పతకం ఎంతోమంది దివ్యాంగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని స్థానికులు భావిస్తున్నారు. మట్టిలో మాణిక్యంలా మెరిసిన లక్ష్మి అంతర్జాతీయ వేదికపై జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.

భాగ్య కుటుంబానికి అండగా ప్రసాద్ రెడ్డి.. కుమార్తెలకు రూ.50 వేల ఆర్థిక సహాయం



కోహీర్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): కోహీర్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో భర్త కర్రతో దాడి చేసి భార్య భాగ్యను హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపల్ పరిధిలోని మిషన్ కాంపౌండ్ కాలనీలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన నేపథ్యంలో స్థానికంగా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితురాలు భాగ్య కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు ప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తల్లిని కోల్పోయిన స్థితిలో ఉన్న భాగ్య కుమార్తెల పరిస్థితిని ప్రసాద్ రెడ్డి తెలుసుకున్నారు. అనంతరం ప్రసాద్ రెడ్డి భాగ్య కుమార్తెలకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కష్ట సమయంలో కుమార్తెలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. కేవలం ఆర్థిక సహాయంతోనే తన బాధ్యత ముగియదని ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ కుమార్తెల చదువు, జీవనోపాధి, ఇతర అవసరాలకు అనుగుణంగా సహకరిస్తానని ప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఆయన భావించారు. ఈ చర్యకు పలువురి ప్రశంసలు అందాయి. ఆపద సమయంలో ఆర్థికంగా చేయూత అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి విషాద ఘటనలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలను ఆదుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తల్లిని కోల్పోయిన కుమార్తెల భవిష్యత్తుకు భరోసా కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. భాగ్య కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ముజఫర్ హుస్సేన్, ఊరాడి నర్సింలు, రాజు, బెగారి అశోక్, కౌన్సిలర్ సంపత్, సందీప్, శిరీష, అహ్మద్ భాయ్, అశోక్ అన్న, నిరంజన్, స్టెఫీ, చరణ్, రాము తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటన కుటుంబ హింస, మద్యం వల్ల కలిగే కుటుంబ సమస్యలపై మరోసారి చర్చకు దారితీసింది. విషాదంలో ఉన్న కుటుంబానికి సమాజం అండగా నిలవాల్సిన అవసరాన్ని ఈ సంఘటన గుర్తు చేస్తోంది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి



రాజాపూర్: నవంబర్ 22, వుదయం రాజాపూర్ మండలంలో నవంబర్ 22 ఉదయం ఆదివారం పలు వివాహ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొన్నారు. ఆయన నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. అభిమన్యు రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన వివాహ వేడుకలకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అభిమన్యు రెడ్డి ప్రజల సంతోషాల్లో, కుటుంబ శుభకార్యాల్లో భాగస్వాములవుతూ వారితో అనుబంధాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొనడం గమనార్హం. మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు. వారందరూ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఐదోసారి అయ్యప్ప మాల ధరించిన చింతల్‌ఘాట్ విజయ్ కుమార్



కోహీర్, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): కోహీర్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం చింతల్‌ఘాట్ గ్రామానికి చెందిన తమ్మనితోట విజయ్ కుమార్ పాటిల్ ఐదోసారి అయ్యప్ప స్వామి మాల ధరించి భక్తిశ్రద్ధలతో దీక్ష చేపట్టారు. ఆయన 41 రోజుల పాటు కఠిన నియమ నిష్ఠలతో దీక్షను కొనసాగించారు. దీక్ష ముగింపులో ఇరుముడి కట్టుకొని శబరిమల పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. ఈ యాత్ర ఆయన భక్తికి ప్రతీకగా నిలిచింది. అయ్యప్ప స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని విజయ్ కుమార్ భక్తితో ప్రార్థించారు. దీక్ష కాలంలో ప్రతిరోజూ స్వామివారిని పూజిస్తూ నియమ నిష్ఠలను పాటించారు. స్వామివారి నామస్మరణతో ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకున్నారు. ఈ దీక్ష ఆయనకు మనఃశాంతిని ఇస్తుందని భక్తులు భావిస్తారు. ఐదోసారి మాల ధరించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. శబరిమల యాత్ర సుఖసంతోషాలతో సాగాలని గ్రామస్తులు, స్నేహితులు ఆకాంక్షించారు. ఈ యాత్ర గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంచుతోంది. అయ్యప్ప మాల ధరించడం అనేక మంది భక్తులకు ఎంతో పవిత్ర విషయం. అయ్యప్ప స్వామి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఎన్ని జన్మల పుణ్యఫలమో ఈ జన్మలో అయ్యప్ప మాల ధరించే భాగ్యం కలగడం గొప్ప విషయం. స్వామివారి దివ్య దర్శనంతో మనసు పులకించి, ఆయన ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. శబరిమల అయ్యప్ప ఆలయం కేరళలోని పశ్చిమ కనుమలలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. అయ్యప్ప దీక్ష చేపట్టే భక్తులు కఠిన నియమాలను పాటించడం ఆనవాయితీ.

వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి.



నిజాంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 22 నిజాంపేట ప్రతినిధి నివేదిక ప్రకారం, నవంబర్ 22న నందిగామలో వివాహ వేడుక ఘనంగా జరిగింది. మాజీ సర్పంచ్ సంగు స్వామి, సుజాత దంపతుల కుమార్తె దీపిక వివాహం సాయిబాలుతో జరిగింది. ఈ వివాహం ఆదివారం నందిగామలోని మామిడి జ్యోతి కన్వెన్షన్‌లో నిర్వహించబడింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులు దీపిక, సాయిబాలును ఆశీర్వదించారు. నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తమ వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. వేడుకలో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కల్వకుంట సర్పంచ్ అందే కొండలు రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ మావురం రాజు, వార్డు సభ్యులు పంపర నగేష్ కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. వీరితో పాటు అనేక మంది స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. సామాజిక, రాజకీయ వర్గాల్లో వివాహ వేడుకలకు నాయకులు హాజరు కావడం సాధారణంగా కుటుంబాల మధ్య ఐక్యతను పెంచుతుందని భావిస్తారు. ఈ వేడుక కూడా స్థానిక ప్రజల మధ్య సంబంధాలను బలపరిచే సందర్భంగా నిలిచింది. జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. వార్డు సభ్యులు అందే నరసింహ రెడ్డి, చల్మేటి నాగరాజు తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.

నిరుపేదల గృహ నిర్మాణానికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్



వెల్దండ నవంబర్ 22 (వుదయం) వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో అసంపూర్తిగా ఉన్న రెండు నిరుపేద కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఈ సహాయం నవంబర్ 22 ఉదయం అందించినట్లు సమాచారం. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ చేయూత ఇంటి నిర్మాణ పనులకు కొత్త ఊపునిస్తోంది. ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడానికి మహమ్మద్ జాంగిర్, కొమ్మగోని లక్ష్మమ్మలకు సిమెంట్ అందించారు. ఒక్కొక్కరికి 50 బస్తాల చొప్పున సిమెంట్ ఇచ్చారు. మొత్తం 100 బస్తాల సిమెంట్‌ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అందించింది. సిమెంట్ సహాయంతో ఆ కుటుంబాలు తమ ఇళ్లను పూర్తి చేసుకునే అవకాశం లభించింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిలిచిపోయిన పనులకు ఈ సహాయం ఊరట కలిగించనుంది. నిరుపేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చడానికి ఈ చర్య దోహదపడుతుంది. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవలను గ్రామస్థులు అభినందిస్తున్నారు. ఈ సేవలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. గ్రామస్థుల ప్రశంసలు ఈ కార్యక్రమానికి మరింత బలాన్నిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్ పాల్గొన్నారు. మాజీ వార్డు సభ్యులు నారయ్య, పారేశా, వెంకటయ్య గౌడ్ తదితరులు కూడా హాజరయ్యారు. వీరి సమక్షంలో సిమెంట్ పంపిణీ ప్రక్రియ జరిగింది. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ఈ ప్రాంతంలో నిరంతరం కొనసాగుతున్నాయి.

రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు, ఆలయ చైర్మన్ మనోహర్ రెడ్డి



ఊర్కొండ న్యూస్ 22వుదయం ప్రతినిధి ఊర్కొండలో మద్యం మత్తులో రోడ్డు పక్కన పడి ఉన్న ఒక వ్యక్తిని స్థానికులు గమనించారు. వెంటనే ఆలయ చైర్మన్ మనోహర్ రెడ్డి, గ్రామస్తులు కలిసి పోలీసులకు సమాచారం అందించారు. ఊర్కొండపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ మనోహర్ రెడ్డి ఈ సమాచారాన్ని అందించిన వారిలో ఉన్నారు. ఊర్కొండపేట యువకులు కూడా ఈ సహాయంలో పాల్గొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు స్పందించారు. కానిస్టేబుల్ తిరుపతి మరియు హోంగార్డ్ ఆంజనేయులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని పైకి లేపి, అతని వివరాలను ఆరా తీశారు. ఆ వ్యక్తి రాచాలపల్లికి చెందిన విజయ్ అని పోలీసులు గుర్తించారు. పోలీసులు అతని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కుటుంబ సభ్యులను సంఘటనా స్థలానికి పిలిపించి, విజయ్‌ను వారికి క్షేమంగా అప్పగించారు. ఈ చర్యతో అతని కుటుంబ సభ్యులు ఊరట చెందారు. సమయానికి స్పందించి మానవత్వం చాటుకున్న ఆలయ చైర్మన్ మనోహర్ రెడ్డి, పోలీసుల తీరును స్థానికులు ప్రశంసించారు. యువకులు కూడా సమయానికి సహాయం అందించారని స్థానికులు తెలిపారు. ఇలాంటి సంఘటనల్లో స్థానికుల సమయస్ఫూర్తి ఎంతో కీలకమని ఈ ఘటన చాటుతోంది. మద్యం మత్తులో రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తులను గుర్తించడం ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుంది. పోలీసులు, స్థానికులు కలిసి పనిచేయడం ఇలాంటి సందర్భాల్లో ఎంతో ఉపయోగకరం. ఈ సంఘటన ఊర్కొండ ప్రాంతంలో మానవతా దృక్పథానికి ఉదాహరణగా నిలిచింది. ఊర్కొండ ప్రాంతంలో ఈ ఘటన గురించి స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులు సకాలంలో స్పందించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని వారు భావిస్తున్నారు.

పేకాటరాయులపై కేసు నమోదు



వెల్దండ నవంబర్ 22 (వు దయం) వెల్దండ నవంబర్ 22 (వు దయం) మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామ శివారులో కొట్ర చౌరస్తా సమీపంలో ఆదివారం తిరుపతి బైపాస్ రోడ్డు పక్కన గల ఒక మామిడి తోటలో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రాంతంపై మెరుపు దాడి చేశారు. కానిస్టేబుళ్లు మల్లయ్య, రాఘవేందర్, శ్రీనివాసు, ఆంజనేయులు మరియు హోంగార్డు నరేందర్ ఈ దాడిలో పాల్గొన్నారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితులుగా కుమ్మరి దశరథ్, బస్సు చిన్నారెడ్డి, బొజ్జ విద్యాసాగర్ రెడ్డి, జాపాల బాబురావు, కట్టగల మహేందర్ మరియు ఇరుగమల్ల నరసింహ గుర్తించారు. వీరిలో కొందరు లేమూరు, తుమ్మలూరు, రాచలూరు, తుక్కుగూడ గ్రామాలకు చెందినవారు. నిందితుల వద్ద నుంచి రెండు స్విఫ్ట్ కార్లు, ఆరు మొబైల్ ఫోన్లు మరియు 6,600 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. పేకాట నిర్వహణ, జూదం ఆడటం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. జూదం నియంత్రణకు పోలీసులు చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ దాడి జరిగింది. ఇలాంటి కార్యకలాపాలపై నిఘా పెంచుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పోలీసు శాఖ ఇలాంటి చర్యలను కొనసాగిస్తుందని భావిస్తున్నారు. ప్రజలు సమాచారం ఇవ్వడం ద్వారా పోలీసులకు సహాయపడవచ్చు. పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. మరింత వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది.

నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ మమత నర్సింలు



వుదయం మనూరు నవంబర్ 22 మనూరు మండలం బాదుర్గావ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నవంబర్ 22న 22 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో జరిగింది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తికావడంతో కుటుంబం కొత్త గృహంలోకి అడుగుపెట్టింది. గ్రామ ప్రజలు, బంధువులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మమత నర్సింలు ముఖ్యంగా హాజరై గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ఆమె నూతన గృహ యజమానులతో కలిసి వేడుకలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ మమత నర్సింలు ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనేక కుటుంబాలు ఈ వేడుకను ఆసక్తిగా తిలకించాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని సర్పంచ్ మమత నర్సింలు తెలిపారు. ఈ పథకం పేదలకు సురక్షితమైన నివాస సౌకర్యం కల్పించేందుకు ఉపయోగపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఇల్లు ఉండటం కుటుంబ జీవనానికి ఎంతో ముఖ్యమైనది. సొంత ఇంటి నిర్మాణం ప్రతి కుటుంబానికి ఒక ప్రత్యేకమైన కల అని ఆమె అన్నారు. ఆ కల నెరవేరిన సందర్భంగా కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరియడం సంతోషంగా ఉందని సర్పంచ్ మమత నర్సింలు చెప్పారు. కొత్త ఇల్లు కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని గ్రామస్థులు భావించారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.

బిజినపల్లి మండల కేంద్రంలో ఎస్ఐ తిరుపజీ కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు



